నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శనివారం సెప్టెంబర్ 07, 2024

అర్హులైన పేదలకు నూతన విద్యుత్ కనెక్షన్లు

వరంగల్ డీఈ శంకేసి మల్లికార్జున్

నవతెలంగాణ-వరంగల్

పేదలకు నూతన విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని,ఈ అవకాశాన్ని అర్హులైన వాళ్లంతా సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ డీఈ శంకేసి. మల్లికార్జున్ తెలిపారు.ఈ సందర్భంగా గొర్రెకుంట ధర్మారం మామునూరు గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామస్తులతో మాట్లాడారు. టీజీ ఎన్పీడీసీఎల్ రూ. 938లకే 500 వాట్స్ వరకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హులైన వారికి ఉచితంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్స్ వరకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. వరంగల్ డివిజన్ పరిధిలో అర్హులైన నిరుపేదలకు మీటర్లు అందిం చేందుకు ఇప్పటికే ఉపకేంద్రాల పరిధిలో అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. నగదు చెల్లింపులకు రసీదు పుస్తకాలు సైతం అందజేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొమ్మునుపేట ఏడీఈ మార్త. సర్వేశ్వర్, ఏజే మిల్స్ వరంగల్ ఏఏఓ గోపు. కమలాకర్, గొర్రెకుంట ఏఈ మధుకర్, మామునూరు ఏఈ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



పీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌గౌడ్ నియామకంపై హర్షం

నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్‌గౌడ్‌ను ఏఐసీసీ ఎంపికపై నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర నాల్గో పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్‌గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ గౌడ సామాజిక వర్గాన్ని గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే కాంగ్రెస్ సీనియర్ నాయకులు పార్లమెంటు సభ్యులు ఇండియా కూటమి అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్లమెంటు కాంగ్రెస్ పక్ష నేత పార్లమెంటు సభ్యులు రాహుల్‌గాంధీ తెలంగాణలో గౌడ సామాజివర్గానికి పెద్దపీట వేసి ప్రత్యేకంగా గుర్తించినందుకుగాను వారికి హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. మహేష్‌కుమార్‌గౌడ్ నిబద్ధతగల పార్టీ కార్యకర్తగా విద్యార్థి సంఘం నాయకుడిగా కొనసాగి నేడు పీసీసీ అధ్యక్షుడిగా ఎదగడం వారి నిబద్ధతకు నిదర్శనం అని వారికి ఈ సందర్భంగా హదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. వారికి పీసీసీ అధ్యక్ష పదవి ఇప్పించడంలో పూర్తిస్థాయిలో సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి కతజ్ఞతలు తెలిపారు.



మట్టి గణపతి ప్రతిమల అందజేత

మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

పర్యావరణ హితం కోసం మట్టి గణపతులనే పూజిద్దామని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల అందజేత కార్యక్రమానికి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడేతో కలిసి పాల్గొని అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తను మేయర్ గా ఎన్నికైన నాటి నుండి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సహకారంతో బల్దియా వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో మట్టి వినాయక గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నట్టు తెలిపారు. అనంతరం మేయర్ కమిషనర్ చేతుల మీదుగా మట్టి వినా యక ప్రతిమల వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సెక్రటరీ విజ యలక్ష్మి టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్‌గౌడ్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ శశిధర్‌రెడ్డికి లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి చక్రవర్తి మాట్లాడుతూ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైద రాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్‌లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డికి అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. 23ఏండ్లుగా శశిధర్‌రెడ్డి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, మూడేండ్లుగా పేద అనాధ విద్యార్థులకు ఉచిత విద్య, వ్యాన్ సౌకర్యం కల్పిస్తున్నాడని, ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాగా శశిధర్‌రెడ్డి గతంలో పలు రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి అవార్డులను అందుకున్నారు.



ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరులు ఎయిడ్స్ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అపోహలు తొలగిపోవాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని వివరించారు. ఎయిడ్స్ పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తత ప్రచారంలో భాగంగానే పోస్టర్ల ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్రం నలుమూలల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్ పాల్ వెంకటయ్య, వైస్ ప్రిన్స్ పాల్ రాజేంద్ర ప్రసాద్, అధ్యాపకులు సువర్ణవేణి, తిరుపతి, శోభారాణి సంస్థ సిబ్బంది అవుట్ రిచ్ వర్కర్ ప్రవళిక, రాజ్ కుమార్, సరోజన, యాకయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ కావ్య పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణ శివారులోని కోనాపురంకు చెందిన ఎలికట్టే స్వరూప అనారోగ్యం తో మరణించగా శుక్రవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించి నివాళులర్పించారు. ఇటీవలే తన భర్త భాస్కర్ విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా కొన్ని రోజుల స్వరూప సైతం అనారోగ్యంతో మృతి చెందడంతో తమ పాప అనాధగా మారిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ కావ్య వెంటనే కోనాపురం చేరుకొని ఐసిడిఎస్ అధికారులతో మాట్లాడి పాపను ప్రభుత్వమే చూసుకునేలా ఆదేశించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మండల వైద్యాధికారి వి.ఉదయ్ రాజ్

నవ తెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర పాఠశాల,సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో శుక్రవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులను పరీక్షించి జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారికి, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, ఏఎన్ఎం హేమలత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మట్టి వినాయక విగ్రహాల పంపిణీ అభినందనీయం

జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ అభినందనీయమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు, జిల్లా ఎస్పీ శబరీష్‌ు, అదనపు కలెక్టర్ మహేందర్‌జీలకు మట్టి గణపతిలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం వలన పర్యావరణం పరిరక్షించడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ములుగు లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు ఆధ్వర్యంలో గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ వారి సహకారంతో ప్రతి ఏడాది 300ఉచిత మట్టి వినాయక పంపిణీ చేయుచున్నామని అన్నారు. గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ ములుగు వద్ద శనివారం ఉదయం 7:30కు పంపిణీ చేసే ఉచిత మట్టి గణపతులను జిల్లా ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.

అన్నదాతను నిండా ముంచిన భారీ వర్షాలు

- వరదలతో కొట్టుకుపోయిన పంటలు
- ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలతో అన్నదాతల పంట పొలాలు వరద బారిన పడి నిండా ముంచిన దుస్థితి మండలంలో నెలకొన్నది. మండలంలో ఎక్కువ శాతం రైతులు వరి సాగుపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. పాకాల ఆయకట్టు ప్రాంతం కావడంతో పాకాల చెరువు మత్తడి పడి సంగెం కాలువ, తుంగబంధం, మాటు వీరారం, పసునూరి కాలువ, నక్కల వర్రే కాలువల ద్వారా భారీ వరదలు ప్రవహించి చుట్టు పక్కల ఉన్న పంట పొలాలను పూర్తిస్థాయిలో నేలమట్టం చేసింది. అధికారులు ప్రజాప్రతినిధులు నష్టపోయిన రైతుల వైపు కన్నెత్తి చూసిన దాఖలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమేర పొలాలలో ఇసుకమేటలు నింపగా మరికొంత మేర పొలాలు వరద పోటుకు పూర్తిగా కొట్టుకొని పోయి అన్నదాతకు కన్నీరు మిగిల్చాయి. అప్పు చేసిన పెట్టిన పెట్టుబడి తిరిగి రాదని గుర్తించిన రైతన్న దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పంట పొలాలు మరోవైపు ఆవాస గృహాలు కోల్పోయిన ప్రజలు సహాయం కోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నారు. ప్రజలకు, అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉండి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు స్పందించి నష్టపోయిన పంట పొలాలను అంచనావేసి పంట నష్ట పరిహారాలను రైతులకు అందించడంతో పాటు ఇండ్లు కోల్పోయిన వారికి సహాయాన్ని అందించాలని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.





సీజనల్ వ్యాధులను అరికట్టాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులను అరికట్టాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ సూచించారు. మండల కేంద్రంలోని పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. సిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు విస్తతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీనికిగాను మండల పరిధిలోని సంబంధిత అధికారులను సమన్వయం పరుచుకొని వ్యాధి నిరోధక కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గోపన పల్లి గ్రామంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తురాలు ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు. గ్రామంలో చేపడుతున్న యాంటీ లార్వెల్ ఆపరేషన్ మరియు ఫైరిత్రం స్ప్రేను పరిశీలించారు. సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామంలో చేపట్టిన వైద్య శిబిరాన్ని సంద ర్శించి వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎన్ గోపాల్ రావు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య, హెచ్ఇఓ మూసా మహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ రాజేందర్, పిహెచ్ఎన్, హెచ్ వి వసంత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



గురుకులంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

- అధికారుల తనిఖీతో గురుకులం నిర్వాహకులు అయోమయం
- తప్పు చేస్తున్న వారిని కాపాడడం వెనుక అంతర్యం ఏమిటి ?

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో ఫుడ్ సేఫ్టీ అధికారి కష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కిచెన్‌లోని పరిసరాలను పరిశీలించారు. వంట చేసే ముడి సరుకులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోడి గుడ్లను పరిశీలించి వాటి నాణ్యతను తెలుసు కోవడానికి ఎలక్ట్రికల్ కాంటాపై తూకం వేసి చూశారు. పలు రకాల పప్పు దినుసులను, తినుబండరాలను ఫుడ్ సేఫ్టీ పరీక్ష నిమిత్తం శాంపిల్స్ తీసుకువెళ్లారు. పిల్లలకు పెట్టె భోజనంలో ఏం మాత్రం నాణ్యత లోపించిన శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సమాచారం బయటకు వస్తుందని మల్లగుల్లాలు

గురుకుల హాస్టల్‌లో సమాచారం ఎలా బయటకు వెళ్తుందని ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు ఉద్యోగులు మల్లగుల్లాలు పడుతున్నారు. అధికారులు వచ్చిన వెంబటే విలేకరులు ఎలా వస్తున్నారని వారికి వారే చర్చించుకుంటూ హాస్టల్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురుపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లో ఉండే విద్యార్థుల బాగు కోసమే ప్రజా ప్రతినిధులైన, అధికారులైన, విలేకరులైన కషి చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకులు మాత్రం తమను అందరూ కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురుపై కోపం పెంచుకోవడం సరికాదంటున్నారు స్థానికులు. హాస్టల్ నిర్వహణలో అలసత్వం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రిన్సిపాల్ కాపాడే ప్రయత్నం చేస్తున్న వ్యవహారం వెనుక ఆంతర్యం ఏమిటి? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. హాస్టల్లో విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన భోజనం అందడం లేదు అనేది అక్షర సత్యం.. హాస్టల్‌కు వచ్చే మెయింటెనెన్స్ డబ్బులు వ్యవ హారంలో గోల్మాల్ జరిగిందనేది బహిర్గత సత్యం.. వీటిని పరిష్కరించడంలో హాస్టల్ నిర్వాహకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది స్థానికుల ప్రశ్న...



తనిఖీలు సరే..చర్యలేవి

- అనుమతులు లేని క్లినిక్‌లెన్నో..?
- ల్యాబ్‌ల్లో చర్యలలేమిపై పలు అనుమానాలు

నవతెలంగాణ-వాజేడు

ఎలాంటి అనుమతులు లేకుండా వాజేడు మండలంలో ల్యాబ్‌లు, క్లినిక్‌లు నడుస్తున్నాయని తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారే తప్పా చర్యలు తీసుకోవడంలో తీవ్రంగా విఫలమయ్యామయ్యారని ప్రజలు బాహాటంగా ఆరోపణలు చేయడం చర్చనీయాశంగా మారింది. మండలంలో అనుమతులు లేకుండా ప్రైవేటు ల్యాబ్‌లు నడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీల క్లినిక్‌ల్లో అధిక మోతాదులో డోసులు వాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం చేస్తూ రోగుల వద్ద అధిక ధరల వసూలు చేస్తున్నా, పట్టించుకోవాల్సిన జిల్లా వైద్యాధికారి పట్టించుకోవడంలేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. వైద్యాధికారులు కేవలం ప్రభుత్వ దవఖానాల్లోనే తనిఖీలు చేపడుతూ ప్రయివేటు ఆస్పత్రులపై పట్టిపట్టనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.



వాజేడు మండలంలో శుక్రవారం ఏటూరునాగారం డిప్యూటీ డిఎంహెచ్వో ప్రైవేటు క్లినిక్‌లు, ల్యాబ్‌లను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ల్యాబ్‌లలో ఏ పరీక్షలు చేస్తున్నారు. ఎక్కువ సంఖ్యలో ఏ వ్యాధులు వస్తున్నాయి. అని తెలుసుకుని, రోగులకు అధిక మొతాదు డోసులు వాడొద్దని ఆర్ఎంపీలకు సూచించినట్లు తెలుస్తుంది. ప్రమాదస్థాయిలో వచ్చిన వారిని వెంటనే వైద్య వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

ఆశ్రమ పాఠశాలలో జ్వరాలు, విరోచనాలు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని ఇంగ్లీష మీడియం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలో జ్వరాలు, విరోచనాలతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాధులకు గురైన విద్యార్థినులకు వెంటనే వైద్య అందకపోవడంతో అవస్తలు పడుతున్నారు. పాఠశాలలోని ఆర్వో వాటర్ ప్లాంట్ పని చేయడం లేదు. దీంతో విద్యార్థినుకు శుద్దమైన పరిశుభ్రమైన నీరు లేక విద్యార్థులు విరేచనాలు, జ్వరాలు సంభవించి నానా ఇబ్బందులు గుర్తింపుతున్నారు. విషయం తెలుసుకున్న డీపీఎంఓ సంజీవరావు, పల్లె దవఖానా వైద్యులు శ్యాం కుమార్, హెచ్ వి సరస్వతి, ఏఎన్ఎం ఎం ఆశాలు శుక్రావరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య వివరాలు తెలు సుకుని మందులు పంపిణీ చేశారు. సందర్భంగా వైద్యాధికారి, డిపిఎంఓ సంజీవరావు మాట్లాడుతూ మాట్లాడుతూ మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత లేకపోవడం, మంచినీటి ఆరో ప్లాంట్ పని చేయకపోవడం వలన విద్యార్థులు అనారోగ్యాలకు గురయ్యారని తెలిపారు. ఇప్పటికైనా ఐటీడీఏ పిఒ, సంబంధిత అధికారులు స్పందించి మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకొని మంచినీటి సౌకర్యాన్ని కల్పించే





ఆర్ఓప్లాంట్‌ను మరమ్మతు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. అశ్రద్ధ చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎంపీడీఓ శంకర్

నవతెలంగాణ-పర్వతగిరి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే.. డ్రై డే కార్యక్రమం నిర్వహించగా ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధులలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, హెల్త్ సిబ్బందితో కలిసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పంచాయతీ కార్యదర్శి రఘు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చింత నెక్కొండలో పంచాయతీ కార్యదర్శి సరిత ఆధ్వర్యంలో దోమల నివారణకు మలాతీయాన్ మందును ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 1540 ఎకరాల్లో పంట నష్టం

జిల్లా వ్యవసాయ అధికారి వి సురేష్ కుమార్

నవతెలంగాణ-ములుగు

భారీ వర్షాల కారణంగా మూడుమండలాల్లో దెబ్బతిన్న పంటలు, ప్రాథమిక అంచనా వివరాలు ప్రభుత్వానికి పంపడం జరిగినదని జిల్లా వ్యవసాయ అధికారి వి సురేష్ కుమార్ శుక్రవారం తెలిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందనీ, మూడు రోజుల పాటు కురిసిన వర్షంతో వరి పంట నీటిలో మునిగిపోవడం, ఇసుక మేటలు వేయడంతో రైతులు వరి పంట కోల్పోయారన్నారు. వర్షం కారణంగా దెబ్బతిన్న పంటల రైతులను అన్ని విధాలుగా ఆదుకోడానికి ప్రభుత్వం నివేదికలు కోరినదని, జిల్లాలో సెప్టెంబర్ మొదటివారంలో భారీగా కురిసిన వర్షాలకు గోవిందరావుపేట మండలంలో 485 రైతులకు చెందిన 610ఎకరాల వరి పంట దెబ్బతినగా, తాడ్వాయి మండలంలో 625రైతులకు చెందిన 900ఎకరాలు, ఏటూరునాగారం మండలంలో 20రైతులకు చెందిన 30ఎకరాల వరి పంట, జిల్లాలో మొత్తం1130 రైతులకు చెందిన 1540ఎకరాలాలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి పంపించినట్టు జిల్లా వ్యవసాయ అధికారి వి సురేష్‌కుమార్ తెలిపారు.మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించి 33శాతం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిన రైతుల వివరాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.



గోవిందరావుపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మండల వ్యాప్తంగా నష్టపోయిన పంట పొలాలను దెబ్బతిన్న ప్రాంతాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా సర్వే నిర్వహిస్తున్నారు. శుక్రవారం పసర గ్రామ శివారులలోని గుండ్ల వాగు ప్రాంతంలో మరియు దెయ్యాలవాగు ఏరియాలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తున్నట్లు మండల వ్యవసాయ విస్తారనాధికారి ధారావత్ దాదాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా దాదా సింగ్ మాట్లాడుతూ వరదల వల్ల పంట నష్టం కలిగిన రైతులు నిరుత్సాహ పడకూడదని, మండల వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. సర్వే రిపోర్ట్‌ను పూర్తయిన వెంటనే ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు.జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ దష్ట్యా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నందున ములుగు మండలం చిన్న గుంటూరు పల్లెలో డాక్టర్ రవళి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామంలో వీధుల వెంబడి పర్యటించి, 20ఇళ్లను వైద్యురాలు డాక్టర్ రవళి, ఏఎన్ఎం ఉమా, తిరుపతమ్మ లతో కలిసి డీఎంఅండ్‌హెచ్ఓ, ఇళ్లల్లో మీరు నిల్వ ఉన్న పాత్రలను ,దోమ లార్వా ఉందా లేదా అని పరిశీలించారు. ఈ పరిశీలనలో ఐదు ఇళ్లల్లో లార్వా ఉన్నట్లు గుర్తించి ఆశాను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య మందలించారు. సంబంధిత ఇంటి యజమానులకు, కుటుంబ సభ్యులకు లార్వా పెరుగుదల, వాటి వల్ల దోమలు పెరిగి, వ్యక్తుల అనారోగ్యానికి కారణమవుతుందని అవగాహన కల్పించారు. తర్వాత సీతారామాంజనేయ అన్నదాన ఆశ్రమం దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 25 మందికి వైద్యం అందజేశారు. వీరిలో ఎవరికి జ్వరం లేదని బిపి షుగర్ ఇళ్ల నొప్పులు మాత్రమే ఉన్నట్లు డీఎంఅండ్ హెచ్ఓ గుర్తించారు. జిల్లాలో నిర్వహిస్తున్నాం మొత్తం క్యాంపులు ఇప్పటి వరకు 197 క్యాంపు నిర్వహించగా 9158 ఓపి చూసి అందులో కేసులు 965 గా గుర్తించారు. ఉమా తిరుపతమ్మ హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ఆశ కవితలు పాల్గొన్నారు.



చెన్నారావుపేట ఎస్సైగా రాజేష్‌రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట ఎస్సైగా రాజేష్‌రెడ్డి శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన గూడ అరుణ్‌కుమార్ నర్సంపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. నర్సంపేట పోలీస్ స్టేషన్ నుండి చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | సెప్టెంబర్ 07, 2024 | www.navatelangana.com

కుడాలో విలీనంపై ప్రజలకు అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని ఎనిమిది రెవెన్యూ గ్రామాలు కుడా పరిధి లోకి విలీనం ఆవుతున్నాయని, గ్రామ ప్రజలకు కుడా అంటే ఏమిటో తెలియదని, విలీనం చేయడం మూలంగా జరిగే లాభనష్టాల గురించి స్థానిక అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడం లేదని బీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ అన్నారు. కూడా పై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామ సభలలో మెజార్టీ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తీర్మానాలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం డీపీఓ రమాకాంత్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మండలంలోని గట్లకానిపర్తి, కొత్తగట్టు సింగారం, తహరాపూర్, పెద్దకోడపాక, శాయంపేట, పత్తిపాక, మైలారం, ఆరేపల్లి, హుస్సేన్‌పల్లి, గోవిందాపూర్, సూరంపేట, నర్సింహులపల్లి గ్రామాలను కూడా పరిధిలోకి విలీనం చేసేందుకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారని అన్నారు. శాయంపేటలో ఎక్కువగా నిరుపేదలు ఉన్నారని, అధికారులు నామమాత్రపు గ్రామసభలు నిర్వహించి స్థానిక పార్టీ నాయకులు, గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో తీర్మానాలు చేశారని అన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు కూడా పై అవగాహన కల్పించి, మరల గ్రామసభలు నిర్వహించాలని, మెజార్టీ ప్రజల అభిప్రాయ సేకరణ మేరకు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు



నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థుల సమస్యల పైన పోరాటాలు చేసేది పరిష్కరించేది ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘం మండల కార్యదర్శి శ్రీపతి వినయ్ అన్నారు. సంఘం రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ఉనికిచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినయ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ చరిత్రను, అదిచేసే ఉద్యమాలను విద్యార్థులకు వివరించారు. నిత్యం విద్యార్థి సమస్యలపై పోరాడుతూ, వారికి మౌలిక వసతులు కల్పించేలా ఉద్యమాలు, పోరాటాలు చేస్తుందని,విద్యార్థుల సమస్యలైనా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ వసతులు, కాస్మోటిక్ చార్జీల పెంపు పై ప్రభుత్వాలపై నిరంతరం పోరాటాలు సాగిస్తుందన్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను వీలైనంత త్వరగా తొలగించాలని వాటివల్ల దోమలు ఈగలు విజృంభిస్తున్నాయని, అదేవిధంగా మధ్యాహ్న భోజన సమయంలో తాగడానికి నీటి వసతి కల్పించాలని హెచ్ఎంను కోరారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు భైరి వంశి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట తహశీల్దార్‌గా సత్యనారాయణ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల తహశీల్దార్‌గా కల్వల సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శాయంపేట తహశీల్దార్‌గా పని చేస్తున్న జె.సుభాషిని హన్మకొండ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో పరకాల డివిజన్ ఎఫ్‌సిఐలో సివిల్‌సప్లై డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన సత్యనారాయణ పదోన్నతిపై శాయంపేటకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణకు కార్యాలయ సిబ్బంది పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ సిబ్బంది ఒకరికొకరు సమన్వయంతో పనిచేసి కార్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రభావతి, ఎంఆర్ఐ శరత్‌కుమార్, ఆర్ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రానికి చెందిన పాస్టర్ సిద్దెంకి విజయ్ కుమార్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుడా చైర్మన్ ఇనుగాల అభిమానుల రక్తదానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి అభిమానులు 200 మంది ఆయన 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తదానం చేశారు. ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనంతరం వెంకట్రాంరెడ్డి మల్లికాంబ మనోవి కాస కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచులు రత్నాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చరణ్ పాల్గొన్నారు.

ప్రమాదపు అంచున ప్రయాణం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ముఖ్య రహదారిపై ప్రమాదపు అంచున ప్రయాణం నెలకొంది. హన్మకొండ-కరీంనగర్ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. ఇలాంటి సందర్భంలో వాహనదారులకు హెల్మెట్ లేకపోయినా, సంబంధిత వాహన పత్రాలు లేకపోయినా ఫైన్ రూపంలో ప్రభుత్వం డబ్బులు వసూలు చేస్తుంది. వాహనదారులు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉన్నా ఆ రోడ్డు గురించి పట్టించుకునే నాధుడే లేడని వాహనదారులు వాపోతున్నారు.ముఖ్యంగా చింతగట్టు క్యాంపు ప్రదేశంలో ఎస్ఆర్ఎస్పి కెనాల్ పై ఏర్పాటు చేసిన పురాతన వంతెనపై ఇరువైపులా సేఫ్టీ పూర్తిగా ధ్వంసం అయినది.వాహనదారులు కొద్దిగా ఆదమరచి వాహనం నడిపితే కెనాల్‌లో పడే ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఇటువైపుగా ప్రయాణించే వాహనదారులు ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అని, కనీస జాగ్రత్తలు తీసుకోలేదని వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి వాహనదారుల సమస్యలు పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు - హనుమకొండ
O.S.NO. 164 OF 2024

బిట్వీన్ :
కల్వల క్రిష్ణకుమారి మరియు ఇతరులు
...వాదులు

మరియు

1. తెలంగాణ ప్రభుత్వము మరియు
2. ఎవరికి సంబంధించినదైతే వారికి

...ప్రతివాదులు

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై కేసులో శ్రీమతి కల్వల క్రిష్ణకుమారి,W/o. మోహన్‌రావు, నివాసము : సుబేదారి పోస్టాఫీస్ వద్ద, హన్మకొండ వారు మరియు కొడుకులు మరియు కూతుళ్ళు శ్రీ మోహన్‌రావు గారు మరణించినందున తమ అందరిని వారసులుగా గుర్తించమని పై దావాలో కోరియున్నారు.

1. శ్రీమతి కల్వల క్రిష్ణ కుమారి (భార్య), కుమారులు
2. కల్వళ దేవి ప్రసాద్
3. కల్వళ యుగేందర్ మరియు
4. కల్వళ గోపాల కిషన్‌రావు
5. శ్రీమతి కల్వకోట పద్మ
6. శ్రీమతి కందిరాజు భారతి మరియు
7. శ్రీమతి దేవరకొండ శారద వారు వాదులుగా ఉన్నారు.

తేది : 11-09-2024 రోజున పై కోర్టు నందు వాయిదా ఉండి ఉన్నది. ఎవరికైనా ఏమైనా అక్షేపణలు ఉన్నప్పటికీ అ తేది రోజున స్వయంగా కాని లేదా వకీలు గారి ద్వారా కాని హాజరై అక్షేపణలను తెలుపుకొనవచ్చును.

//కోర్టు వారి ఉత్తర్వులతో జారీ చేయనైనది//

ఇట్లు
పాములపర్తి సదాశివరావు
భోగి దిలీప్
మహ్మద్ ఇనయతుల్లా
అడ్వకేట్స్
తేది.6.9.2024 హనుమకొండ

ఆర్ట్స్ కళాశాలలో కేయూ రిజిస్ట్రార్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సుబేదారి

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలను శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కళాశాలలోని సైన్స్ విభాగాలను, ఆర్ట్స్ సోషల్ సైన్స్ విభాగాలను, కామర్స్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ బోధన బోధ నేతర సిబ్బంది సమయపాలన పాటించాలని, తరగతుల నిర్వహణ, ప్రాక్టికల్ నిర్వహణలో విద్యార్థులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా అధ్యాపకులు, సిబ్బంది పని చేయాలన్నారు. సమయపాలన పాటించని ఉద్యోగస్తులపై తగిన చర్యలు తీసుకో పడతాయని ఆయన అన్నారు. రిజిస్టర్ వెంట కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ అన్ని విభాగాలు తిరుగుతూ పరిశీలించారు.

అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పనిచేసే గెస్ట్ లెక్చరర్స్ అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రతను కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడుతూ కొత్తగా రిక్రూట్మెంట్ అయ్యే వారితో సంబంధం లేకుండా అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రతకల్పించి తగిన న్యాయం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా 405జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లుగా 1654 మంది పనిచేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో, రెగ్యులర్ గా జీతాలు రాకున్నా, విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దడం కోసం అనేక కష్టాలను ఓర్చుకొని పనిచేస్తుంటే, పాలకులుమాత్రం వారిని పట్టించుకోకుండా వారి జీవితాలను బజారుకు ఈడు స్తుందన్నారు. ఉద్యోగ భద్రత లేక, కనీస వేతనాలు అందక, ఇబ్బందులు పడుతున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగభద్రత కల్పించి కనీస వేతనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు కుమారస్వామి, నాయకులు జి.రాహుల్, ఆర్.అరవింద్ లు పాల్గొన్నారు.

రాజకీయ వ్యవస్థపై జర్నలిజం తీవ్రమైన ప్రభావం



నవతెలంగాణ-సుబేదారి

ప్రజాస్వామిక సామాజిక, ఆర్థిక రాజకీయ విధానాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్న జర్నలిజంపై ప్రస్తుత రాజకీయవ్యవస్థ ఆధిపత్యాన్ని చెలాయిస్తుందని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని తెలంగాణ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ప్రభంజన్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో 'రాజకీయాలపై జర్నలిజం ప్రభావం'అనే అంశంపై నిర్వహించిన విస్తృత ఉపన్యాస కార్యక్రమంలో ప్రభంజన్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామిక వ్యవస్థకు నాలుగవ స్తంభంగా జర్నలిజం అత్యంత కీలకమైందని అయితే రాజకీయాలకతీతంగా జర్నలిజం పనిచేయాలన్నారు. జర్నలిజం ఇటు ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయాలను ఎంతో ప్రభావితం చేయడమే కాకుండా అట్టడుగు స్థాయిలో ఉన్న రాజకీయ నాయకులను అందలం ఎక్కించవచ్చని, అందలం పై కూర్చున్న వ్యక్తులను మట్టి కల్పించే విధంగా జర్నలిజం పనిచేస్తుందన్నా రు. జర్నలిస్టులుగా భాషా పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం తప్పని సరి అని ఈ రెండు లేకపోతే రాసే వార్తలకు విలువ ఉండదని విలువలతో కూడుకున్న జర్నలిజాన్ని సమాజానికి అందించాలన్నారు. సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ల డానికి, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడానికి జర్నలిజం వారధిగా ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లారమేష్, జర్నలిజం హెచ్ఓడి డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ హరికుమార్,డాక్టర్ సంజీవ్,విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ రాములుకు నేతలు, ప్రజాప్రతినిధుల ఘన నివాళి





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు గురువారం అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో మరణించగా శుక్రవారం ప్రశాంత్‌నగర్‌లోని వారి స్వగృహంలో వారి భౌతికకాయానికి సీపీఐ(ఎం) జిల్లా కాజీపేట మండల నాయకులు ఎం.చుక్కయ్య, జంపాల రమేష్, ఓ.సాంబయ్య, యుఎస్.రావు తదితరులు నివాళులర్పించారు. ప్రగాఢసంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రాములు మృతి తీరనిలోటు : ఎమ్మెల్యే నాయిని

61 డివిజన్ కార్పొరేటర్ ఎలుకంటి రాములు మృతి పార్టీకి తీరని లోటు అని పశ్చి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాములు పార్థివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులని పరామర్శించారు. రాములు మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట 61 డివిజన్ అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ నాయకులు గౌస్,లక్ష్మణ్, కౌటిల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

కార్పొరేటర్‌కు ఎంపీ, ఎమ్మెల్యే నివాళి

61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు మృతి చెందడతో ఆయన పార్థివ దేహాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు శుక్రవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పర్యావరణ హితమే మన పండుగల పరమార్థం



డైమండ్ పబ్లిక్‌స్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పర్యావరణ హితమే మన పండుగల పరమార్థం అంటూ, వినాయక చవితి ఉత్సవాలకు దేశంయావత్తు సిద్ధమవుతున్న సందర్భంగా, పండుగలు సంప్రదాయల పరిరక్షణతో పాటు, సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాలనే సదుద్దేశంతో 55వ డివిజన్ భీమారంలో డైమండ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బాల గణేశ అవతారాలుగా ముస్తాబైవచ్చి, అందమైన మట్టి వినాయకులను తయారు చేసి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైమండ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ బందు వెంకట్ మాట్లాడుతూ మట్టి వినాయకులు ప్రకృతిలో మమేకమవుతూ, ప్రకతి శక్తులను ఆరాధించడం మన భారతీయ సంస్కృతి గొప్పదనం కాబట్టి వినాయక ఉత్సవాల్లో పర్యావరణ కాలుష్యానికి కారణమయ్యే ప్రజలకు మూగజీవాలకు ఇబ్బందులను సృష్టించే పద్ధతులను పక్కనపెట్టి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన కృత్రిమ విగ్రహాలను కాకుండా సహజ సిద్ధంగా, స్వచ్ఛమైన మట్టితో తయారుచేసిన వినాయకులను పూజించాలని, పర్యావరణానికి ప్రాధ్యాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డైమండ్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన పీస్ కమిటీ

ఎన్జీవోస్ కాలనీ : పీస్ కమిటీ కాజీపేట్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కాజీపేట్ ప్రభుత్వ పాఠశాల నందు 200 మట్టి విగ్రహాల శుక్రవారం పంపిణి చేసినారు. కాజీపేట్ సీఐ సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సర్వర్ ,షేక్ మహమూద్, షేక్‌హబీబ్, పిట్టలకళ్యాణ్, పర్వీన్, సజ్జు, బాబా, ముస్లిం కమ్యూనిటీ పెద్దలు, సభ్యులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం

వేలేరు : మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం అనే సందేశంతో మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్లి, ఎంపీపీఎస్ వేలేరు విద్యార్థులు ఆ పాఠశాలల హెచ్ఎంలు మొగిలిచర్ల చంద్రమౌళి, లీలాబాయి ఆధ్వర్యంలో మట్టి గణపతులను తయారు చేసి ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు పర్యావరణాన్ని రక్షించాలనే దృక్పథాన్ని అభివద్ధి పరచాలనే ఉద్దేశంతో ప్రోత్సహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంపీపీఎస్ వేలేరు ఎర్త్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో....





సుబేదారి : రోటరీ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేసినట్లు హనుమకొండ రోటరీక్లబ్ అధ్యక్షులు షారు ప్రభాకర్‌రెడ్డి తెలిపా రు. నగర ప్రజలు మట్టి గణపతులను పూజించాలనే ఉద్దేశంతో రోటరీక్లబ్ ఆ ధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగిందని, మట్టి గణపతుల ద్వారా ఎలాంటి కాలుష్యం ఉండదని, చెరువులు నదులు కాలుష్యానికి గురికాకుండా ఉండడం కోసమే మట్టి ప్రతిమను అందజేయడం జరుగుతుందని, రానున్న తరాలకు హిందూ సంప్రదాయం, సంస్కృతిని అందించాలని, కాలుష్యంపట్ల, ప్లాస్టిక్ నిరోధము, కలర్లు వాడడం వల్ల వచ్చే క్యాన్సర్ తదితర రోగాలపై అవగాహన కల్పించాలని కోరారు. వరంగల్ నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి విజయ్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరస్తులతో అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

వయోవృద్ధుల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం వయోవృద్ధులకు ఆన్‌లైన్ సేవలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు, డిజిటల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వయోవృద్ధుల సంక్షేమసంస్థ విద్యారణ్యపురి అధ్యక్షులు దామెర నర్సయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా హన్మకొండ జిల్లా సంక్షేమశాఖ సూపరింటెండెంట్ లక్ష్మి కాంతరెడ్డి, ఇన్చార్జి హెడ్మాస్టర్ ఎల్లయ్య పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రాష్ట్ర ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్యాంకుమార్ అందించారు. వక్తలు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్ మోసాల ద్వారా వయోవృద్ధులు పెద్ద ఎత్తున తమ డబ్బును కోల్పోవడం జరుగుతూ ఉన్నదని కావున వాట్సాప్ ద్వారా కానీ, మెసేజ్ ల ద్వారా కానీ,బ్యాంకు క్రెడిట్ డెబిట్ కార్డ్, ఆధార్ కార్డ్ నంబర్లు చెప్పమని అడిగితే చెప్పకూడదని తద్వారా మన డబ్బులు పోకుండా ఉంటాయన్నారు. అనంతరం తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్ కాన్ ఫెడరేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సంఘం కార్యదర్శి తేరాల యుగంధర్, మండల కమిటీ కన్వీనర్ గోపరాజు సారయ్య, సభ్యులు గూడూరు లక్ష్మీనారాయణ, తెలుగటి కిషన్‌రెడ్డి, మూడం అయిలయ్య ఖాజా నహిముద్దీన్, యుగంధర్, కోమటి రాజేందర్‌లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందన






నవతెలంగాణ-వేలేరు

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జడ్పీహెచ్ఎస్ వేలేరు కాంప్లెక్స్ గెజిటెడ్ హెచ్ఎం జి రాజన్న, జిల్లా స్థాయిలో జెడ్పిఎస్ఎస్ పీచర స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ వేణుగోపాల్ రావు, ఎంపీపీఎస్ లోక్య తండా ఎస్జిటి ఉపాధ్యాయులు ఎన్ ప్రవీణ్ కుమార్, ఎంపీపీఎస్ ఎర్రబెల్లి ఎస్జిటి ఉపాధ్యాయురాలు మూల రాధికలు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ఎంపికకాబడిన ఆరుగురిలో ఒకరు గెజిటెడ్ హెచ్ఎం జి రాజన్న, జిల్లాస్థాయిలో మండలం నుండి మొత్తం నలుగురు ఎంపికకావడంతో పలువురు విద్యాభిమానులు, ప్రజలు, ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతలను శుక్రవారం అభినందించారు.

విద్యార్థులకు షూస్ బహుకరణ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ శుక్రవారం బాసని సుదర్శనం జ్ఞాపకార్థం అతని భార్య, పిల్లలు బాసాని అరుణ, సృజన, చైతన్యలు షూస్ అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శనం సోదరుడు బాసాని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌సామల బిక్షపతి, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పద్మ సదానందం, హాజీముద్దీన్, ఉదయ్ శ్రీ, సత్య ప్రసాద్, రాజేష్ శర్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెంది న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు లభించింది. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ వారు ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో శ్రీవాణికి అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది.

విద్యార్థులకు వివిధ రకాల కత్యల ద్వారా బోధన చేయటమే కాకుండా, రాష్ట్రస్థాయి సెమినార్లకు ఎన్నిక కాబడి, అదేవిధంగా సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర రాష్ట్ర స్థాయికి కూడా ఎన్నికైంది. విద్యార్థులకు చేస్తున్న సేవలకు గాను జిల్లా విద్యాశాఖ వారు ఈ అవార్డును అందించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు పొందిన శ్రీవాణిని అభినందించారు.

అవార్డు గ్రహీత రవీందర్‌కు అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉపాధ్యాయ వేడుకలలో భాగంగా జిల్లా ఉత్త మ ఉపాధ్యాయుడిగా డాక్టర్ పారిపెల్లి రవీందర్ జనగామ జిల్లా కలెక్టర్ , విద్యాశాఖ అధికారి, స్థానిక శాసన సభ్యుడి చేతుల మీదుగా జనగామ జిల్లా ఉత్తమ ఉపాధ్యయుడిగా అవార్డు ప్రశంశాపత్రం అందుకున్న సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా గంగపుత్ర అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీందర్ రానున్న రోజులలో మరింత అంకితభావంతో విధులు నిర్వహిస్తు రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు కైవసం చేసుకుంటూ గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

మహిళ మిస్సింగ్ కేసు నమోదు



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని షోడశపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైనట్లు ఎస్ఐ ఎ.సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షోడశ పల్లికి చెందిన పేరబోయిన రజిత (35) అనే మహిళ గురువారం ఉదయం నుండి కనిపించట్లేదని భర్త రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
శనివారం సెప్టెంబర్ 07, 2024

శాంతియుత వాతావరణంలో వినాయకచవితి వేడుకలు జరుపుకోవాలి

● భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

శాంతియుత వాతావరణంలో చవితి వేడుకలు జరుపుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు సూచించారు. శుక్రవారం భూపాలపల్లి పోలిస్‌స్టేషన్ ఆవరణలో గణేష్ మండపాల నిర్వాహకులతో పీస్ కమిటీ సమావేశం సీఐ నరేష్ కుమార్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్‌రావు మాట్లాడుతూ... ముందస్తు అనుమతితో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా మండపాలకు మైకు అనుమతి తీసుకోవాలని అన్నారు. వినాయకుడి మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. విద్యుత్ మండపాలకు కరెంట్ కనెక్షన్ కోసం విద్యుత్‌శాఖను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక మండపాలు సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుధాకర్, సంధ్యారాణి, స్వప్న కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లను సందర్శించిన ఎపిడమిక్ టీం



నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

కాటారం మండలకేంద్రంలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ, వసతి గృహాలను జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు సందర్శించారు. జిల్లా వైద్యాధికారి మధుసూదన్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఉమాదేవి ఆదేశాల మేరకు ఎపిడమిక్ టీం సబ్ యూనిట్ ఆఫీసర్ రమేశ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల్లో పరిసరాల పరిశుభ్రత, వంటగదుల శుభ్రత, ఆహార పదార్థాలు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు డెంగ్యూ జ్వరాలు సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మండలంలోని దామెరకుంటలో మండల వైద్యాధికారి మౌనిక ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడమిక్ టీం సభ్యులు పరమేశ్వర్, కాపర్తి రాజు, గోపికష్ణ, వెంకటసుధీర్, వైద్యులు తిరుపతిరెడ్డి, సీహెచ్ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌక దుకాణాల తనిఖీ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని పలు చౌక దుకాణాలను స్టేట్ టాస్క్ ఫోర్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. మండలంలోని చెల్పూర్ గాంధీనగర్ మైలారం గణపురంలో పలు రేషన్ షాపులను తనిఖీలు చేసి వివరాలు సేకరించారు. లబ్దిదారులకు అందుతున్న బియ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లయీస్ రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ ఎంఎ రషీద్, స్టేట్ టాస్క్‌ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ రాహుల్, ఈపాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

'వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి'

నవతెలంగాణ-గణపురం

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు స్వాతి తెలిపారు. శుక్రవారం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గాంధీనగర్ గ్రామంలోని జెపీఆర్ఎస్ బాలికల హాస్టల్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా డెంగ్యూ జ్వరం నివారణకు చర్యలు చేపట్టారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వంటశాలను, భోజనశా ల శానిటేషన్‌ను పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ పరమేశ్వర్, గోపికృష్ణ, ఆశావర్కర్ మౌనిక, ప్రిన్సిపాల్, వార్డెన్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-గణపురం

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ డైరెక్టర్ లాదెళ్ల యాదగిరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ లాదెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ యాదగిరి గత 30 సంవత్సరాలుగా పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశాడన్నారు. విద్యార్థులు అనేకమంది ఉన్నత స్థాయిలో ఎదిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పబ్బ శివశంకర్, డైరెక్టర్లు జగన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని మొట్లపల్లి జెడ్పీహెచ్ఎస్ పీఈటీగా సుదీర్ఘ సేవలందించి పదోన్నతిపై మొగుళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న గుండెల్లి రాజయ్యకు ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు లభించింది. కాగా గత నెలలో ప్రమాదం జరిగి విశ్రాంతి తీసుకుంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో చేపట్టిన రాష్ట్ర వేడుకలకు అతడు హాజరు కాలేకపోయాడు. అతని తరపున సదరు ఉపాధ్యాయులు సత్కారాన్ని స్వీకరించారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సదరు ఉపాధ్యాయులు సత్కరించి మెమొంటో, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్య దర్శి కుసునపు కిరణ్‌కుమార్, మండల అధ్యక్షులు పోలు నాగరాజు, ఉపాధ్యాయులు నరసింహస్వామి, ప్రవీణ్, వెంకన్న, సురేందర్, రవీందర్ విజయభాస్కర్, భాగ్యశ్రీ, లలిత పాల్గొన్నారు.

ఓపెన్ మార్షల్ ఆర్ట్స్‌లో 'రియాన్ష్'కు రజత పతకం




నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మార్గదర్శి ఉన్నత పాఠశాల మూడవ తరగతి విద్యార్థి రియాన్ష్ శుక్రవారం కాజీపేటలో జరిగిన 4వ జాతీయ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-2024లో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఫిరోజ్‌ఖాన్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు అభినందనలు తెలిపారు.

ముస్తాబైన గణనాథులు...

● నేటి నుంచి వినాయక నవరాత్రోత్సవాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా గణనాథులు ముస్తాబయ్యాయి. ఈ క్రమంలో మార్కెట్‌లో విగ్రహాలకు భారీ ధరలు పలుకుతున్నాయి. రాజస్థానీలు పెద్ద ఎత్తున విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. విగ్రహాల సైజు, పరిమాణం బట్టి ధరలు నిర్ణయించి అమ్ముతున్నారు. ఇక తొమ్మిది రోజులపాటు ప్రధాన కూడళ్లు, ఖాళీ ప్రదేశాల్లో నిర్వాహకులు మండపాలను ఏర్పాటు చేశారు. గణేశ్ విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రులు పూజలు నేటి నుంచే ప్రారంభించనున్నారు. 3 నుంచి 15 అడుగుల విగ్రహాలను తయారు చేశారు. రూ.5వేల నుంచి రూ.50వేల వరకు నిర్వాహకులు విక్రయించినట్టు పలువురు తెలిపారు.

పీవోపీతో విగ్రహాల తయారీ

రాజస్థానీ కళాకారులు విగ్రహాల తయారీకి పెట్టింది పేరు. కుటుంబ సభ్యులంతా సుమారు 10 నెలపాటు విగ్రహాలు తయారు చేస్తుంటారు. పివోపితో విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తుంటారు. ఇంటిల్లిపాది పనులు చేస్తుంటారు. కొందరు విగ్రహాలను తయారు చేస్తుంటే మహిళలు పిల్లలు రంగులు వేస్తుంటారు. నేటి నుంచి వినాయక చవితి పండుగ ఉన్నందున కొనుగోళ్ల సందడి షురూ అయింది. నిర్వాహకులు ఇప్పటికే నచ్చిన విగ్రహాలను కొనుగోలు చేశారు.

డిమాండ్ బాగానే ఉంది : భాస్కర్, తయారీ దారుడు

వినాయక విగ్రహాలకు ఈసారి డిమాండ్ పెరిగింది. నెల రోజుల ముందు నుంచే అమ్మకాలు షురు అయ్యాయి. ఈసారి పూణే, ముంబాయి తరహా కొత్త మోడల్స్ తయారు చేశాం. వీటిని కొనేందుకు ఆసక్తి చూపారు. జిల్లాతోపాటు చుట్టూ ప్రాంతాల ప్రజలు కూడా వస్తున్నారు. వినాయక విగ్రహాల తయారీ ఖర్చులు పెరిగాయి. అందువల్ల ఆశించిన మేర లాభాలు రావడం లేదు.



ఫ్రొబెల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రొబెల్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం మట్టి విగ్రహాలను పాఠశాలలో పంపిణీ చేశారు. నేడు వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు వాడాలన్నారు. మట్టి విగ్రహాలు వాడడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, కరస్పాండెంట్ పబ్బ శివశంకర్, డైరెక్టర్లు యాదగిరిగౌడ్, జగన్‌రెడ్డి ఉన్నారు.

'గ్రూపింగ్ ప్రక్రియ' పకడ్బందీగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు రుణమాఫీ జరగని లబ్దిదారుల కుటుంబ సభ్యులు గ్రూపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయంలో రైతు రుణమాఫీ కానీ కుటుంబ సభ్యులు గ్రూపింగ్, వ్యవసాయ రుణాలు రెన్యూవల్, ఎరువులు, పామాయిల్ పంట సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలని అన్నారు. జిల్లాలో 32009 మంది రైతులకు మూడు విడతల్లో రూ.203.91 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు. రుణమాఫీ కాని రైతులు 4156మంది ఉన్నారని, వారి కుటుంబ సభ్యుల సమాచారం లభించని కారణంగా రుణమాఫీ కాలేదని అన్నారు. సర్వే ప్రక్రియ జరుగుతున్నదని ఇప్పటి వరకు 2వేలమంది విచారణ పూర్తి అయిందని తెలిపారు. మిగిలిన రైతుల గ్రూపింగ్ ప్రక్రియ



ఈ నెల 10వ తేదీ వరకు పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల గ్రూపింగ్ ప్రక్రియ ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాలుగా బ్యాంకు లావాదేవీలు నిర్వహించని ఖాతా రైతులకు రుణాలు రెన్యూవల్ చేయుటలో ఇబ్బందులు వస్తున్నాయని అలాంటి వారికి నూతనంగా బ్యాంకు ఖాతాలు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు 65శాతంమంది రైతులకు రెన్యూవల్ జరిగినట్లు తెలిపారు. జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని తెలిపారు. 3896 టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాకు 18336 టన్నుల యూరియా సరఫరా జరిగిందని, ఇంకా 4 వేల టన్నుల వరకు రావాల్సి ఉన్నదని తెలిపారు. ఎరువుల నిల్వలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాకు 2వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం కేటాయించగా ఇప్పటి వరకు 1024 ఎకరాలు గుర్తించామని, 203 ఎకరాల్లో పూర్తి అయినట్లు తెలిపారు. 458 మంది రైతులు వాటా చెల్లించారని అన్నారు. 171 డ్రిప్ పరికరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పామాయిల్ పంట సాగుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నదని రైతులకు అవగాహన కల్పించి పంట సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

● డీవైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గడ్డం కవిత

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డీవైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గడ్డం కవిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధులతోపాటు డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు ప్రబలుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. అటు ప్రైవేట్ హాస్పటల్లో చూపించుకునే ఆర్థిక స్థోమత లేక సామాన్య కుటుంబాలు ఆగమవుతున్నాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా తక్షణమే జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రభుత్వ వైద్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం రామన్నగూడెంతండా పాఠశాలలో సుదీర్ఘ కాలం పాటు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదోన్నతిపై వేరే ఉన్నత పాఠశాలలకు వెళ్లిన పాఠశాలకు వెళ్లిన మాజీ ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లను శుక్రవారం రామన్నగూడెం తండా ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ మాట్లాడారు. అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని అన్నారు. అనంతరం యూత్ నాయకులు రాజేందర్ నాయక్ మాట్లాడుతూ.. కామిడీ సతీష్ రెడ్డి కుసుమ వెంకటేశ్వర్లు అనేక సంవత్సరాల పాటు ఇక్కడ పనిచేసి విద్యార్థుల ఆదరాభిమానాలు చూరగొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ సలీం పాషా గ్రామ కార్యదర్శి నవీన్, అంగన్‌వాడీ టీచర్ బుర్ర సరస్వతి, జగన్ నాయక్,రేషన్ డీలర్ చందునాయక్, గ్రామ పెద్ద రాములు, యూత్ నాయకులు వినోద్‌కుమార్, లక్ష్మణ్, రాజునాయక్, వీరునాయక్ పాల్గొన్నారు.



తేజస్విని జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తేజస్విని జూనియర్ కాలేజ్ లో శుక్రవారం విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ బిల్ల రాజిరెడ్డి అధ్యక్షత వహించగా అతిథులుగా ఇంపాక్ట్ సర్టిఫికెట్ ట్రైనర్ గూడూరు నరేందర్‌రెడ్డితో కలిసి ఇంపాక్ట్ సర్టిఫికేట్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ పెద్ది పృథ్వీ పాల్గొని 'విద్యార్థులు-లక్ష్యం' అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, గురువులను గౌరవిస్తూ ఉన్నత విలువలను పెంపొందించుకోవాలని, జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. మరో స్పీకర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు చెడు వ్యసనాల పట్ల ఆకర్షితులై జీవితాలు కోల్పోతున్న విధానంపై వివరించారు. వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, తేజస్విని కాలేజ్ ప్రిన్సిపాల్ సుమలత, కాలేజ్ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కాటారం సబ్ కలెక్టర్‌గా మయాంక్‌సింగ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్‌గా మయాంక్‌సింగ్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇటీవల శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను కలిసి సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ మొక్కను అందజేశారు. కాటారం రెవెన్యూ డివిజన్‌తోపాటు రాష్ట్రంలో సబ్ కలెక్టర్ హెూదా పొందిన మరో ఆరు రెవెన్యూ డివిజన్లకు ఐఏఎస్ కేడర్ కలిగిన సబ్ కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఏడాది కాలంలోనే సబ్ కలెక్టర్ హెూదా.. కాటారంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ గతేడాది ఆగస్టు 25న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ సమీపించడంతో హుటాహుటిన ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రారంభించారు. జిల్లా భూ సేకరణ విభాగంలో పని చేసిన డిప్యూటీ కలెక్టర్ నారాయణను ఆర్డీఓగా నియమించారు. ఎన్నికల కోడ్ ఉండటంతో ఆర్డీఓ కార్యాలయానికి అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది, ఇతరత్రా సామగ్రి ఏర్పాటు చేయలేదు. క్రమక్రమేనా ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట ఏర్పాటు చేసిన ఆర్డీఓ కా



ర్యాలయం బోర్డును సైతం తొలగించారు. దీంతో ఆర్డీఓ కార్యాలయం కాగితాలకే పరిమితమైంది తప్ప కార్యాచరణకు నోచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఈ ఏడాది జూన్ 19న రాష్ట్రంలో 13 రెవెన్యూ డివిజన్లకు ఆర్డీఓ పోస్టుకు బదులుగా ఐఏఎస్ అర్హత కలిగిన సబ్ కలెక్టర్ హెూదా పోస్టుకు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటైన ఏడాది కాలంలోనే సబ్ కలెక్టర్ పోస్టింగ్ కేటాయించారు. ఇకనుంచి సబ్ కలెక్టర్ విధుల్లో ఉండనున్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయానికి సిబ్బంది కేటాయింపు

కాటారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి సర్వం సిద్ధమవుతుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక వైటీసీలో సబ్ కలెక్టర్ కార్యాల యంలో ఏర్పాటుకు పూనుకోగా, వారం రోజుల్లో కార్యాలయాన్ని ముస్తాబు చేశారు. ఐటీడీఏ నిధులతో వైటీసీలో గదుల ఆధునీకరణ, విద్యుత్, తాగు నీటి ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. కాటారం సబ్ కలెక్టర్గా ప్రభుత్వం ఐఏఎస్ అధికారి మయాంక్‌సింగ్‌ను నియమించడంతో శుక్రవారం ఆయన జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. దీంతో కార్యాలయం ప్రారంభం త్వరలోనే జరిగే అవకాశం ఉంది. ఇదే క్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులు సిబ్బందిని సమకూర్చారు. జిల్లాలోని పలు మండలాల్లో పనిచేస్తున్న ఆయా కేటగిరీలకు చెందిన సుమారు 15మంది అధికారులు, సిబ్బందిని నియమించారు. ఇందులో డీఏఓ(ఎఫ్ఏసీ), ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ఒక్కరు డిప్యూటీ ఎస్ఓ, ముగ్గురు జూనియర్ అసి స్టెంట్లు, ఒక టైపిస్ట్, ఇద్దరు రికార్డు అసిస్టెంట్లు, నలుగురు ఆఫీస్ సబార్డినేట్స్, ఒక డ్రైవర్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేషన్ చేస్తూ కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీచేశారు.

జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న కుమారస్వామి కృషి అభినందనీయం

వికలాంగుల కార్పొరేషన్ రాష్ట చైర్మన్ ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న కొయ్యడ కుమారస్వామిగౌడ్ కృషి అభినందనీయమని వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో పారా స్పోర్ట్స్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ముత్తినేని వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చి దిందుతున్నందుకు



ఘనంగా సన్మానించారు. కుమారస్వామిగౌడ్ మాట్లాడుతూ... వికలాంగులకు చేస్తున్న సేవలను గుర్తించి తనను సన్మానించినందుకు రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని దివ్యాంగులు క్రీడలలో పాల్గొనాలననే ఉత్సాహం ఉన్న వారు 9949424725లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింగారపు బాబు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గడిపెళ్లి ప్రశాంత్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు తలారి సంజీవయ్య, అంజనరెడ్డి, దిరావత్ మహేష్, నరేష్ యాదవ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపండి.. లక్షలు గెలవండి : ఆర్బీఐ రాష్ట్ర డిప్యూటీ జనరల్ మేనేజర్ జగదీష్

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రతిభ చూపండి... లక్ష గెలవండి అని ఆర్బీఐ తెలంగాణ రాష్ట్ర జనరల్ మేనేజర్ జగదీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు డాక్టర్ మాధవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్బీఐ 90 సంవత్సరాలుగా నిరంతరంగా అందిస్తున్న సేవలను పురస్కరించుకొని మండల, రాష్ట్ర, జాతీయస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. బ్యాచిలర్ డిగ్రీ విద్యార్థులు 2024 సెప్టెంబర్ 1నాటికి 25ఏండ్లు నిండి ఏదైనా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించే వారు అర్హులని అన్నారు. దీనికి సంబంధించి www. rbi90q uiz.in వెబ్సైట్ ద్వారా ఈనెల 17 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో బ్యాంకు ఆర్థిక వ్యవస్థపై బాధ్యతాయుతంగా ఉండటం డిజిటల్ లావాదేవీలు సురక్షితం వంటి అంశాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రస్థాయిలో, జోనల్ వ్యవస్థలో, జాతీయస్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే వి జయ్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజు, రమేష్, రవీందర్, మున్నయ్య, రమేష్ డాక్టర్ రజిత, పరశురాములు, రవీందర్, మాధవి నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



8న ముదిరాజ్ విస్తృతస్థాయి సమావేశం

భూపాలపల్లి టౌన్ :

సెప్టెంబర్ 8న ఉమ్మడి వరంగల్‌లో ఆరు జిల్లాల ముదిరాజ్ ముఖ్యనా యకుల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ముదిరాజ్ కమ్యూనిటీ హాలులో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సుభాష్ మాట్లాడారు. ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర ప్రసాద్‌ముదిరాజ్ హాజరవుతారని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు దబ్బే ట నగేష్, ముదిరాజ్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

మల్లయ్య స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం

- కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్రఅధ్యక్షులు బైరు మల్లయ్య స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడుదామని కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి అన్నారు. మల్లయ్య 4వ వర్ధంతి శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోపి మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. దున్నే వానికి భూమి గీచేవానికే చెట్టు అనే నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారన్నారు. వేలంపాటల విధానంరద్దు, సొసైటీల ఏర్పాటు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ తదితర హక్కులు వారి హయాంలోనే సాధించబడ్డాయి అన్నారు. నేటికీ గీత కార్మికులు వత్తిని నమ్ముకుని లక్షలాది మంది జీవిస్తున్నారని వారి ఉపాధి మెరుగుపరిచే విధంగా వారి సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికసంఘం వారి స్ఫూర్తితో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా, కే జీ కే ఎస్ నాయకులు తాళ్లపల్లి శివరాం గౌడ్, తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, పోతుకునూరి ఉపేందర్, పల్లెర్ల లలిత, కళ్యాణి ,బూడిద అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- విగ్రహావిష్కరణలో డిఈఓ రాము



నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయవృత్తికి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎందరికో ఆదర్శప్రాయుడని వారి విగ్రహాన్నీ పాఠశాలలో నెలకొల్పడం హర్షించదగిన విషయమని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ ధర్మకంచ హెచ్ఎం శ్రీనివాసరావు తన తండ్రి దామోదర్‌రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు విద్యావకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నరోజుల్లో ఉన్నత చదువులు చదివి ,యూనివర్సిటీ ఉపాధ్యాయునిగా, రాయబారిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతి వివిధ హోదాల్లో పనిచేసి ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన రాధాకృష్ణన్ విగ్రహాన్ని ప్రతిష్టించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు వారు అనుసరించిన విధానం, ఉన్నత చదువులు అభ్యసించడం ద్వారా పొందిన కీర్తిని గుర్తెరిగి క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని చదవాలని ఉద్బోధించారు.

ఈ సందర్భంగా విగ్రహ దాత శ్రీనివాస రావుని డీఈవో సన్మానించారు. ఈ, సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మానాన్న ఒక మంచి ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతో మందికి మార్గదర్శకునిగా నిలిచారని, వారి స్మారకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం నాకు అత్యంత సంతోషాన్ని కలిగించిన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ యాస్మిన్‌బీ, ఎసిజి రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు భూపతి, కరుణ,అనిత, చంద్రశేఖర్‌రావు, రమేష్, చంద్రకళ, నరేందర్, లక్ష్మీ, ఉపేందర్ రెడ్డి,లింగం శేషుకుమార్, రత్నాకర్, విజయ్, నిర్మల, తాహెరా, మసూద్ బేగం, లలిత, సత్యా, సతీష్, సందీప్, రాజేష్ పాల్గొన్నారు.

మహేష్‌గౌడ్ నియామకం పట్ల శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల శుక్రవారం సాయంత్రం ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో నిర్వహించిన సంబరాల్లో కార్యకర్తలు ముసురు పడుతున్నా ఉత్సాహంగా పాల్గొన్నారు. చౌరస్తాలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలలో కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత పటిష్టంగా తయారు చేసేందుకు అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, నాయకులు డాక్టర్ రాజమౌళి, మేడే శ్రీనివాస్, ఆలేటి సిద్ధిరాములు, బొట్ల నర్సింగరావు, మోటె శ్రీనివాస్, మల్లారం రాజు గౌడ్, మిద్దెపాక సిద్దులు, మైనార్టీ నాయకులు అజారుద్దీన్, జహంగీర్, మహిళా నాయకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి హర్షం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మహేష్ గౌడ్ నియామకం పట్ల మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా అభివద్ధి సాధిస్తుందని ప్రజలకు మరింతగా సేవలు చేసే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రాం చంద్రం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర కష్ణస్వామి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్ వేరువేరు ప్రకటనల్లో మహేష్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి పొన్నంను కలిసిన దీలిప్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం

హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా శుక్రవారం రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శికేసర దిలీప్ రెడ్డి కలిసారు. వారితోపాటు ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోనసి క్రాంతికుమార్, లింగాలఘణపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిటకోరు సంపత్, జిల్లా కార్యదర్శి. పడిగం మహేష్, కళ్లే మల్లేష్, నీల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పరిహారాలను వెంటనే అందించాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇటీవల కురిసిన అధిక వర్షాలతో నష్టపోయిన లబ్ధిదారులను గుర్తించి వెంటనే పరిహారాలను అందజేయాలని జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు వినతిపత్రం అందజేశారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలను గుర్తించి వెంటనే వాటికి మరమ్మత్తులు చేపట్టాలని, ఇల్లు కోల్పోయిన వారిని, పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారికి దక్కాల్సిన పరిహారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు అందాల్సిన పరిహారాలను అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. శాసన సభ్యుని వెంట బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలు జరిపే అర్హత బీజేపీకి లేదు







నవతెలంగాణ-జఫర్‌గడ్

సాయుధ పోరాటం పై మత రాజకీయాలు చేస్తున్న బిజెపికి సాయుధ పోరాట వారోత్సవాలు జరిపి నైతిక ఆరాధ లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్స వాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నక్కయాకయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్‌లు సాయుధ పోరాటాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పలు సెంటర్లలో జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అన్నారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గబ్బెట కొమురయ్య, ముత్యాల కోమల, ఇల్లందుల భారతమ్మ, దుద్దుల స్వామి, పండు, దుద్దుల లక్ష్మి, శోభ ,మంచోజు నారాయణ,నాంచర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ : తెలంగాణ రైతాంగ పోరాట పక్షోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రజలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆఫీసు ముందు మహేందర్ జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు నైజాం రాచరికాన్ని దొరల పెత్తనాన్ని పేదలపై దోపిడి విధానానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో దొరల భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములను కమ్యూనిస్టులు పేదలకు పంచారన్నారు. అంతే కాకుండా ఆ పోరాటంలో 4000 మంది అమరులైనారని వారి ఆశయాలను సీపీఐ(ఎం) ముందుకు తీసుకుపోతుందని అన్నారు.

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా ఈనెల 1 నుండి17వరకు జరిగే కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, కడారి ఆంజనేయులు, ముప్పిడి వీరస్వామి, వేల్పుల గట్టయ్య, తాళ్లపల్లి మహేందర్, ఆమనగంటి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటపక్షోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పాలకుర్తి మండలం లోని పాలకుర్తి ,గూడూరు, తిరుమలగిరి, దర్దపల్లితో తదితర గ్రామాల్లో సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న , మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పాల్గొని మాట్లాడుతూ అమరవీరుల యాదిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ పోరాట పక్షోత్సవాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని. సెప్టెంబర్ 10న వీరనారి ఐలమ్మ వర్ధంతిని పెద్ద ఎత్తున జరపాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, ముసుకు ఇంద్రారెడ్డి, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, మచ్చుపాడు సోమన్న, చిరంజీవి, శేరి సమ్మయ్య, ఎండి మైబు, ఎండి అబ్బాస్, ఎండి గుంశ, ఏనుగతల రాజు, జీడి శ్రీను, కారు పోతుల రాజు, వేల్పుల కొమురయ్య, కుమార్, సాంబాజి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ జెండా ఆవిష్కరించారు. కరపత్రం ఆవిష్కరించి ఈనెల 17 వరకు జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే ముగింపు బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీసభ్యులు అమరారం ఎంపీ శికార్ హాజరవుతున్నారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు తూటి దేవదానం, గోసంగి శంకరయ్య, చెన్నూరిఉప్పలయ్య, సీనియర్ నాయకులు బొడ్డు యాదగిరి, దుర్గి బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తెలంగాణ రైతాంగ యాదిలో శౌర్యయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ పిలుపు ఇచ్చారు. డివిజన్ కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఇప్పగూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను పురస్కరించుకొని అమరజీవి తోడంగల (కోతి)సోమయ్య సతీమణి తోడంగల లచ్చమ్మ ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీర తెలంగాణా విప్లవ రైతాంగపోరాటం నేటికి 76 వసంతాలు పూర్తిచేసుకుంటున్నదని పేర్కొన్నారు. నాటి నైజాముదేశముఖ్ దొరలు జమీందారులు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వేత్తున కదిలారని అన్నా రు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కోడెపాక యాకయ్య, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, యార మోహన్, మారబోయిన మల్లయ్య, బి రాం బాబు, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, దైద రాములమ్మ, పోలా సుపరమేష్, కార్యదర్శులు పోలాసు కిష్టయ్య, పొగాకుయాదగిరి, తొడెంగల ఐలయ్య, రామగొని సతీష్, చట్లరాజు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేట, నక్కవానిగూడెం, లింగంపల్లి, మన్సాన్‌పల్లి, సాల్వాపూర్ మల్లు స్వరాజ్యం గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాటాల ఆమరులను తలుచుకుంటూ అమరుల స్థూపాలకు నివాళులర్పిస్తూ ఎర్రజెండాలనుఎగురవేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్‌లు మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోని ఎందరో పాల్గొని అమరులయ్యారని వారు త్యాగాలను ఎన్నడు మరువలేమన్నారు.అలాగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొనని ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి పార్టీ హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని వారి ప్రయత్నాలను తిప్పి కొట్టడంలో సిపిఎం పార్టీ ముందుంటుందని వారు అన్నారు.

మండలంలోని పోచన్నపేట గ్రామంలో బండవరం హనుమయ్య కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఎడబోయిన సాయి రెడ్డి చల్లా నర్సిరెడ్డి శ్రావణ బోయిన లక్ష్మయ్య పడమటి కేశవాపూర్ గ్రామంలో పాండరీ లా స్థూపాలకు ఘనంగా ఆ గ్రామాల శాఖ కార్యదర్శిలు పార్టీ సభ్యులు ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి





- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించు ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 1నుండి 17 తేదీ వరకు నిర్వహించు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల సందర్భంగా గురువారం జనగామ పట్టణంలోని అంబేద్కర్‌నగర్,తహశీల్దార్ ఆఫీస్ ఏరియా, రైల్వేస్టేషన్, బాణాపురం, ఏసి రెడ్డి సీపీఐ(ఎం)జిల్లా కార్యాలయం తదితర ప్రాంతాల్లో సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జనగామ కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత సభ నిర్వహించగా మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అమరవీరుల యాదిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను సెప్టెంబర్ 1 నుండి 17 వరకు జరిగే పక్షోత్సవాలను జనగామ జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు నైజాం రాచరికాన్ని దొరల పెత్తనాన్ని పేదలపై దోపిడి విధానానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతాల్లో దొరల భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములు పదిలక్షల ఎకరాల భూములను గుంజి కమ్యూనిస్టులు పేదలకు పంచారన్నారు. అంతేకాకుండా ఆ పోరాటంలో 4,000 మంది అమరులైన వారి ఆశయాలను సిపిఎం పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు. సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా అన్ని ఈనెల 17 న సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా రాజస్థాన్ రాష్ట్ర సికార్ పార్లమెంటు సభ్యులు అమ్రారామ్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ ముగింపు సభకు జిల్లా ప్రజలు, పార్టీ శ్రేణులు విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్రీ అహల్య, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్,ఎండి.అజా రుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్య వెంకటమల్లయ్య, పందిళ్ళ కళ్యాణి,పల్లెల లలిత, శాఖ కార్యదర్శిలు బూడిది అంజమ్మ, చీర రజిత, ఎర్ర రజిత, ఎండి.గౌసియా, ఎండి.నాజియా, ఏనుగుల కమల, మమత, వెంకటేష్, సిల్వర్ ఉపేందర్, మాదాసు సుధాకర్, అండాలు, ఆనంద్, కౌర్ కొండ వరలక్ష్మి, లింగాల సుగుణ, అబ్బు రేణుక, పద్మ, ఉపేంద్ర గంగారబోయిన మల్లేష్ రాజ్, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు అవగాహన

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని అంజయ్య నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, బాలామృతం, గుడ్లు వల్ల లభించే పోషకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రమాదేవి, మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లు ప్రీ ప్రైమరీ స్కూల్ మాదిరిగానే ఉంటాయని అలాగే ఎల్‌కేజీ, యూకేజీ కూడా సెంటర్లో బోధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జితేందర్‌రెడ్డి, సూపర్వైజర్ మనోహర, అంగన్‌వాడీ టీచర్లు వనజ, జ్యోతి, కవిత, ఆయా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం :మండలం లోని కళ్లెం గ్రామంలో పోషణ మాసం పై తల్లులకు డిడబ్ల్యుఓ అధికారి జయంతి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు పోషకాలు విలువలు కలిగిన ఆహార పదార్థాలు ,ఆకుకూరలు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం ఉపయోగాలను వివరించి ప్రీస్కూల్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ హంసమ్మ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, చంద్రం ,అంగన్వాడీ టీచర్లు వసంత, రేణుక, మంజుల ,అనిత ఆశవర్కు తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి శుక్రవారం మండలాల్లో, గ్రామ పంచాయతీలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాల్వల శుభ్రత, రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడం, పరిసరాల్లో పిచ్చి మొక్కల నిర్మూలన, గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లినీటి తొట్టెలలోని నీటి నిల్వలను శుభ్ర పరచడం, ఆశాలతో ఇంటి సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం, నీటి ట్యాంకులను శుభ్రపరిచి వాటిలో ఆయిల్ బాల్స్ వేయించుట, ఊర్లలో ఫాగింగ్ చేయించడం, డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, తదితర విష జ్వరాలు సోకకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండేలా ఇళ్లను, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త వాహనాల్లో వేయుట, వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొంటున్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన రాజలింగం గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగంగౌడ్ తన కుమారుడు కిరణ్ కుమార్‌తో కలిసి హైదరాబాద్‌లో కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు వద్దు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్‌మెస్సేజులు పోస్టు, ఫార్వార్డ్ చేయవద్దని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠినచర్యలు తప్పవని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక విగ్రహాలను తీసుకువెళ్లే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని కోరారు.

సంక్షిప్త వార్తలు...

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న



నవతెలంగాణ - మరిపెడ

మరిపెడ మండలంలో భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండలం తాళ్లవుకల గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలు, మిర్చి, పత్తి పంటలను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ మండలంలో అనేక చెరువులు, కుంటలు తెగి వరదలతో రైతాంగం నష్టపోయిందని, అన్నదాతను తిరిగి నిలబెట్టేందుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. మండలంలోని గ్రామాలలో పేదల ఇండ్లు కూలిపోయాయని వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. తెగిన చెరువులు కుంటలు రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పుల్లూరు దేవయ్య, గ్రామ రైతులు గంధసిరి నగేష్, కోడి కంటి సతీష్, ఆకుల లింగయ్య, ఆకుల రామ్మూర్తి ,వేణు, మధు, లింగన్న, భాషా వెంకన్న, దుర్గయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ఆదుకోవాలి

మరిపెడ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి



నవతెలంగాణ -మరిపెడ

అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) మరిపెడ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జమ్మికుంటతండలో శుక్రవారం వరద తీవ్రతతో ముంపు గురైన అంగన్‌వాడీలు జానకి, రూప, టీచర్లు, మంగమ్మ ఆయాలను కలిసి వారికి మనోధైర్యం చెప్పి సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పంట నష్టపోయిన వారికి సర్వేలు చేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. గ్రామంలో వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకురాలు పద్మ, విజయ, నవనిత, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

కాకతీయ యూనివర్శిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలో వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించినట్లు కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈశ్వర్ నారాయణ ,డిఐఓ మదర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగ కూటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ బర్గర్ల నారాయణ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యాసం వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకాల వర్షాల కారణంగా నిరాశ్రయులైన వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. రావిరాల గ్రామంలో వరద బాధితులుగా మారిన 140 కుటుంబాలకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను అందించడం అభినందనీయమని అన్నారు. దాతలు ముందుకొచ్చి ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని కోరారు. రావిరాల గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ దత్తత తీసుకొని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని, అన్నారు. దసరా సెలవులలో స్పెషల్ క్యాంపును నిర్వహించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్, నారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు స్పెషల్ ఆఫీసర్ జినుగు మరియన్న, అధ్యాపకులు బండి శ్రీనివాస్, బంటు కవిరాజు, టి.వి రఘురాం, లాడె మహేందర్, భూక్యా నాగేశ్వరరావు, ఎనమాల సుధాకర్, కక్కెర్ల రామ్మూర్తి, దేశెట్టి యాకన్న, ఉప్పలయ్య, మల్లేష్, కక్కెర్ల రామ్మూర్తి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

10న విద్యార్థి మహాగర్జన

ఎస్ఎఫ్ఐ జిల్లా కో - కన్వీనర్ సూర్య ప్రకాష్



నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 10న హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఇందిర పార్క్‌లో జరిగే విద్యార్థి మహా గర్జన ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ విద్యార్థులకు పిలుపిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు సభ్యత్వాలు అందించి, హైస్కూల్ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా డి సూర్య, వరుణ్ సందేశ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్, మండల నాయకులు వరుణ్, వంశి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-గార్ల

స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో పూర్తిస్థాయిలో వైద్యులు సిబ్బందిని నియమించాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ మండలంలో వైద్య సేవలు అందక అనేకమంది రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోగులకు ప్రభుత్వం వైద్యం అందకపోవడంతో ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ పాలకులు,అధికారులు స్పందించి స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌లో వైద్యులు,సిబ్బందిని నియమించి ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందేలా కృషి చేయాలని కోరారు. సీపీఐ(ఎం) నాయకులు విపి వెంకటేశ్వర్లు, రాంపురం గ్రామస్థులు భూషణం, తదితరులు ఉన్నారు.



అక్రమంగా గంజాయి రవాణా... ఇద్దరు నిందితులు అరెస్ట్

- రూ.1,58,250 విలువైన 6.33 కేజీల గంజాయి స్వాధీనం : తొర్రూరు సీఐ జగదీష్



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదుర్ పోలిస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు తొర్రూరు సీఐ జగదీష్ తెలిపారు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు మహబూబా బాద్ నుండి నెల్లికుదురుకు వస్తున్న ఆటోను ఎస్ఐ రమేష్‌బాబు, పోలిస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఇద్దరు బాబులు, రతన్‌బాడీ వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. వారి నుండి రూ.1,58,250 విలువైన 6.33 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ తెలిపారు. నిందితులను పట్టుకున్న ఎస్ఐ రమేష్ బాబు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

సర్వే అనంతరం బాధితులకు పూర్తి భరోసా కల్పిస్తాం..

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



నవతెలంగాణ -మరిపెడ

వరద బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తక్షణసాయం వివరాలు సేకరించటం జరిగిందని, అధికారులు చేస్తున్న సర్వేలు పూర్తి అయ్యాక ముంపు బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకుంటామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం బాధిత 120 కుటుంబాలకు విద్యా హెర్బల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ తరపున ఫౌండర్, చైర్మెన్ శ్యాంప్రసాద్ తరపున అందించిన బియ్యం నిత్యవసరాలను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో నష్టం వాటిల్లిందని, వరద తీవ్రతతో నియోజకవర్గంలో చాలా గ్రామాలు నష్టపోయాయన్నారు. ప్రధానంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, అధికారులు వివరాలు నమోదు చేస్తున్నారన్నారు. అన్ని సర్వేలు పూర్తి అయ్యాకా నష్టం అంచనా వేసి సీఎం రేవంత్ రెడ్డికి నివేదించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. బాధితులు నష్టం వివరాలను అధికారులకు తెలపాలని అన్నారు. ఆపద సమయంలో దాతలు ముందుకొచ్చి సాయం చేస్తుండటం అభినందనీయమని అన్నారు. బాధితులు త్వరితగతిన కోలుకునేందుకు దాతలు ముందుకొచ్చి ఆర్థిక చేయూత అందించాలన్నారు. అనంతరం బాల్ని ధర్మారంలో వరద దాటికి కొట్టుకుపోయిన హైలెవల్ వంతెనను పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కంపెనీ జనరల్ మేనేజర్ రాజేష్, హెచ్ఆర్ శివ అండ్ సుధాకర్, మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల నాయకులు గండి వీరభద్రం, ఐలమల్లు, మాజీ సర్పంచ్ మద్దోజు వెంకన్న, మద్దోజు మురళి, బొడ్డు వెంకన్న, కంపెనీ ఉద్యోగులు హరీష్, రాందేవ్, శ్రావణ్, రఘు తదితరులున్నారు.

అనారోగ్యానికి గురైన వారికి అండగా రాష్ట్ర ప్రభుత్వం





- పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల

అనారోగ్యాలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద నగదును అందజేస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకు రేవంత్ సర్కారు పెద్ద పీట వేస్తుందని చెప్పారు. అనంతరం అంజ నాపురం, కిష్టాపురం, మద్దివంచ గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండల పరిధి మున్నేరు పరివాహక ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని, లోతట్టు ప్రాంతాల్లో సైతం దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని జిల్లా కలెక్టర్‌లకు పంపించాలని సూచించారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీఓ మంగమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్, సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు ఎస్ ప్రవీణ్‌కుమార్, బి నాగేశ్వరరావు, రూపాబాయి, ఎం రాముగౌడ్, చిలక బాబు, రాంసింగ్, కె కుమార్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, ధనియాకుల రామారావు తదితరులు ఉన్నారు.

గోపాలపురం స్మశాన వాటికకు దారి కల్పించాలని వినతి

మండలం లోని గోపాలపురం గ్రామంలో నిర్మించిన స్మశాన వాటికకు దారి సౌకర్యం లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రహదారి సౌకర్యం కల్పించేందుకు కృసి చేయాలని న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందించారు. ఎన్‌డీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ, నాయకులు గణేష్, రుక్మారావు,శంకర్, పెంటయ్య, భద్రయ్య ఉన్నారు.

ముంపు గ్రామాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సీతారాంతండా, ఇతర ముంపు గ్రామాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం రాత్రి సీతారాం తండా వరద తాకిడికి గురైన ప్రాంతన్ని ఆయన సందర్శించారు. ఇల్లులు తిరుగుతూ బాధితులతో మాట్లాడారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ ముంపు బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రభుత్వం ముంపు గ్రామాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి పోయినంక కూడా గ్రామాల పరిస్థితి మారలేదని, ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు అందిస్తున్న నిత్యవసర సరుకులు తప్ప, ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విపత్తు కింద ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలను గుర్తించిందని, కేంద్ర ప్రభుత్వ దూతగా ప్రజల పక్షాన తండాకొచ్చినట్లు తెలిపారు. ఈటెల రాజేందర్ వెంట ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యే ఎం ఎం ధర్మారావు, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వైవి రావు, పట్టణ అధ్యక్షులు లింగం, మండల అధ్యక్షులు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లంపేట పాఠశాలను సందర్శించిన డీఈఓ

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట జిల్లా పరిషత్ ఉన్నత ఎంపీపీఎస్ పాఠశాలలను శుక్రవారం డీఎంహెచ్‌ఓ వి రాజేశ్వర్, డిఈ అరుణ్ కుమార్ సందర్శించారు. ఇటీవల వచ్చిన తుఫాను తీవ్రతకు నష్ట తీవ్రతను పరిశీలించారు. ఐఈపి బ్యాటరీస్, ఓపిఎస్‌ను, సీపీయు, కంప్యూటర్ ఎలక్ట్రానిక్ వస్తువులు కేయాన్, ఆంపిల్ ఫైయేర్, సౌండ్ బాక్స్,ప్రొజెక్టర్, బియ్యం, పాత అడ్మిషన్ రిజిస్టర్, టిసి బుక్స్, మార్కుల రిజిస్టర్, విద్యార్థుల నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు పూర్తిగా తడిచిపోయాయని అన్నారు. ఎంఆర్‌సీ నుంచి తిరిగి తీసుకోవాలని సూచించారు. ప్రహరీ తదితర విషయాలపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తానని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి 10కి10 జీపీఏ సాధించాలన్నారు. ఈ సంవత్సరం కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో అకాడమిక్, సంబంధిత విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఆయనవెంట ఏసీజీ మందుల శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ఉపాధ్యాయులు వెంకటేష్, నవీన్, రమేష్, మధుకర్, ప్రసాద్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మానుకోట పునర్నానానికి కృషి : జాటోత్ హుస్సేన్‌నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

భారీ వర్షాలతో అతలాకుతలమైన మానుకోట మున్సిపాలిటీని పునర్ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిలర్లు, అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పట్టణంలో విధ్వంసం రోడ్లను చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని వివరించారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య దృష్ట్యా నూతన ఆర్వోబీ పనులు చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. బంధం చెరువు, నిజాం చెరువు మత్తడి పూర్తిస్థాయి నాలాలు నిర్మాణాలు చేపట్టేందుకు నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం, హస్తినాపురం వద్ద నూతన అండర్ బ్రిడ్జి నిర్మాణంకు సహకరించాలని కోరారు. పట్టణంలోని కొత్త బజారులోని గ్రంథాలయం నుండి రైల్వే ట్రాక్ క్రింద నుండి పాత బజారుకు నూతన మురుగు కాలువ నిర్మాణం చేపట్టేందుకు, వరద కాలువల నిర్మాణాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించినట్టు చెప్పారు. హుస్సేన్‌నాయక్ సానుకూలంగా స్పందించి అధికారులతో సమీక్ష నిర్వహించి చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, అజయ్ సారథి, కౌన్సిలర్లు దండెబోయిన వెంకన్న, పోతురాజు రాజు, హరిసింగ్, భూక్య శ్రీను, భూక్య సునిత, తాళ్లపల్లి జగన్, కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

'మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం'



నవతెలంగాణ-మహబూబాబాద్

నూతన చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని,మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం అని మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద అన్నారు. శుక్రవారం స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో షీ టీం భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నూతన చట్టాలు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునంద మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని అన్నారు. సోషల్ మీడియా వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలని చెప్పారు. సైబర్ నేరానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930కి సమాచారం అందించాలని కోరారు. ఎలాంటి ఆపద కలిగిన డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని కోరారు. మహిళల ప్రయాణ సమయంలో ఆపద ఎదురైనపుడు టీసేఫ్ ఆప్ వినియోగించుకోవాలన్నారు. మహిళలు, విద్యార్థులు ఆపదలో ఉన్నప్పుడు షీ టీం నెంబర్ 8712656935, 7901142009ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు, ప్రిన్సిపాల్ బలరాంనాయక్, అధ్యాపక సిబ్బంది షీ టీం స్టాఫ్ అరుణ, కిరణ్మయి, భరోసా సెంటర్ నుండి జయశ్రీ, రేణుక, ఏహెచ్‌టీయూ యూనిట్ ఉమెన్ పీసీ సుప్రజ పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రఖ్యాత సంస్థలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తదితర సంస్థలు అందించే సర్టిఫికెట్ కోర్సులు చేయాలని, కళాశాలలో చదివే రోజుల్లో చేసే అదనపు కషి విద్యార్థులకు ఉత్తమ కెరీర్‌తోపాటు అనేక అవకాశాలను అందిస్తుందని అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బలరాంనాయక్ అధ్యక్షతన నిర్వహించారు.జాటోత్ రాంచంద్ర నాయక్ హాజరై మాట్లాడారు. తన చిన్నతనంలో చదువు కోసం పడిన కష్టాలను గుర్తుచేసి తన జీవితకాల పోరాటాలు, వైఫల్యాలు, విజయాలను పంచుకున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు అద్భుతమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎన్ఐటీ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ తెలుగు మీడియం సమస్యల వంటి సాధారణ గ్రామీణ నేపథ్య విద్యార్థులు భవిష్యత్‌లో విజయవంతమైన వ్యక్తిగా మారడానికి సమస్యలను అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సునంద, కురవి ఎస్ఐ సతీష్ పాల్గొని విద్యార్థులకు వారి విద్యా జీవితం అనుభవాలను వివరించారు. జీవితంలో ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివి విజయాలకు చేరువవ్వడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వ్యక్తికి వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ మురళీధర్ ఆదేశించారు శుక్రవారం కొరవి మండలంలోని మోదుగుల గూడెం గడ్డతండా, దుబ్బతండా, ములకలపల్లి పీహెచ్‌సీలో వైద్య శిబిరాలను సందర్శించి మాట్లాడారు. సిబ్బందికి రాపిడ్ ఫీవర్ సర్వే, శానిటేషన్ లో భాగంగా థీమాఫాస్ స్ప్రే, బ్లీచింగ్ చల్లటం, ఫాగింగ్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 10వ తేదీ వరకు క్యాంపులు నిర్వహించాలని అన్నారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్స్, కలెక్టర్, వివిధ రాజకీయ హెూదాలో ఉన్న వారందరూ సందర్శిస్తారని అన్నారు. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొర్రూర్ నూతన ఎంపీడీవోగా నర్సింగరావు



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తొర్రూర్ నూతన ఎంపీడీవోగా నర్సింగారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సింగరావును స్థానిక తాసిల్దార్ వినోద్‌కుమార్, ఎంపీఓ పూర్ణ చందర్, వినయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ఆపరేటర్లు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని నూతన ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా 9వ తేదీన విరాళాల సేకరణ

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, వరదల్లో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకునేందుకు ఈనెల 9న జిల్లా వ్యాప్తంగా విరాళాలు సేకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో జరిగిన సీఐటీయూ జిల్లా సెంటర్ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో వరద బీభత్సానికి ప్రాణనష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. అనేకమంది నిరాశ్రయులు అయ్యారని వీరిని ఆదుకునేందుకు అన్ని వర్గాల వారు విరాళాలు అందించి చేయుతను ఇవ్వాలని కోరారు. సిఐటియు అన్ని మండల కమిటీలు, అనుబంధ యూనియన్ల జిల్లా కమిటీలు 9న విరాళాల సేకరణలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శనివారం సెప్టెంబర్ 07, 2024

పౌష్టికాహారంతోనే తల్లీపిల్లల ఆరోగ్యం

ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధ

నవతెలంగాణ-చెన్నారావుపేట

పౌష్టికాహారంతోనే తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషణమాసం సందర్భంగా పోషకాహార వారోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మంచి పోషకాలు పౌష్టికాహార పదార్థాలను తీసు కోవడం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగు తుందన్నారు. గర్భి ణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, ధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు, పాలు, గుడ్లు, పండ్లతో పోషణ మాసాన్ని ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవమ్మ మేడి సరోజ, శౌరీలు, విజయ, సునీత, మంజుల, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించిన డీఐఈఓ

స్ఫూర్తిదాయకంగా పని చేయాలని సూచన

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాళ్లుగా, అధ్యాపకులుగా ఎంపికై అవార్డు పొందిన సిబ్బందిని డీఐఈఓ డాక్టర్ శ్రీధర్‌సుమన్ అభి నందించారు. శుక్రవారం ఇంటర్ విద్య కార్యాల యంలో ముగ్గురు రాష్ట్రస్థాయి అవార్డు లను పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించి అభి నందించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ అవార్డుల్లో నర్సంపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సంపత్‌కుమార్, వర్ధన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ జి.వెంకటయ్యలతో పాటు నర్సంపేట జూనియర్ కళాశాల హిందీ లెక్చరర్ కొమురారెడ్డి ముగ్గురు ఒకే జిల్లాకు సంబంధించిన వారుండడం గర్వించదగిన విషయమని అన్నారు. ఉత్తమ ప్రిన్సిపాల్, అధ్యాపకులుగా ఎంపికైన వారు తమ, తమ కళాశాలల్లో ఆదర్శ సేవలందించాలని, భవి ష్యత్తులో కళాశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఐఐటీ, ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాలని, కళాశాలల అభివద్ధికి ఇతోధి కంగా కషి చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో ఇంటర్ విద్య కార్యాలయ సిబ్బంది శేఖర్, సందీప్, రజిత తదితరులు పాల్గొన్నారు.



టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తొలగించిన ఔట్సోర్సింగ్, కాంటాక్ట్, పార్ట్ టైం, టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రిన్సిపల్ పి. అపర్ణ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. పార్ట్ టైం టీచర్ల తొలగించిన విషయమై పిల్లలందరికీ సబ్జెక్టుల పరంగా వెనుక పడకుండా చూడాలని, తిరిగి వారిని వీధిలోకి తీసుకోవాలని పేరెంట్స్ కమిటీ కోరారు. ప్రభుత్వం తొందర పాటుతనం వల్ల పిల్లలకు అన్యాయం జరుగుతుందని గ్రహించి ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే పార్ట్ టైం టీచర్లను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేని యెడల విద్యార్థుల సమక్షంలో రాస్తారోకోలు, ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి, వైస్ చైర్మన్ వేల్పుల కుమార స్వామి,కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, మొలుగూరి సుమన్, సింగారపు గోపాల్,సినపెల్లి రాజు, మాదాసి కష్ణ, గోగుల లావణ్య, ఐలపాక స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు నివాళులర్పించిన మేయర్, ఎమ్మెల్యే కడియం

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

నవతెలంగాణ-వరంగల్

అనారోగ్య కారణాలతో మతి చెందిన 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు పార్థివ దేహానికి హనుమ కొండలోని ప్రశాంత్ నగర్‌లో గల ఆయన స్వగహంలో నగర మేయర్ గుండు సుధారాణి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఇరువురు మతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపి మానసిక స్థైర్యాన్ని కలిగించారు.



నివాళులర్పించిన బల్దియా కమిషనర్


అకాల మరణం చెందిన కార్పొరేటర్ ఏలకంటి రాములు కుటుంబ సభ్యులను ఓదార్చిన బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆయన భౌతికకాయం పైన పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్‌కు నివాళులు అర్పించిన వారిలో కార్పొరేటర్‌లు విజయ, రజాలి, ఇమ్మడి లోహిత ఉన్నారు.

గిరిజన బిడ్డకు డాక్టరేట్ పట్టా

ఆనందం వ్యక్తం చేసిన తండా వాసులు..

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఎల్లాయిగూడెం కొర్రతండా వ్యవసాయ కుటుంబానికి చెందిన కొర్ర చత్రు-పూలమ్మ కుమారుడు కొర్ర బాలు నేషనల్ ఫెలోషిప్ కు ఎంపికై ప్రొఫెసర్ వివేకానంద ముఖెర్జీ గైడేన్సులో అమెండెడ్ వెర్షిఒన్స్ అఫ్ స్టూడెంట్ సైకాలజీ బేస్డ్ ఆప్టిమైజషన్ అల్గోరిథం ఫర్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ ఆలోకేషన్ ఇన్ రేడియాల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అనే అంశంపై పరిశోధనకు గాను ధన్బాద్‌లోని నేషనల్ ప్రెస్టీజియస్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ధన్బాద్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నందు డాక్టర్ అఫ్ ఫిలాసఫీ డిగ్రీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రీసెర్చ్ స్టూడెంట్‌గా ఇంటర్నేషనల్ ప్రెస్టీజియస్ జర్నల్స్ లో తన రీసెర్చ్ టాపిక్ పై సిక్స్ రీసెర్చ్ ఆర్టికల్స్ ని పబ్లిష్ చేసాడు. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీశైలం గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో డిప్లొమా డిగ్రీ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, తెలంగాణలోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్‌లో బ్యాచ్లర్ డిగ్రీ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఝార్ఖండ్ లోని ఐఐటీ ధన్బాద్‌లో మాస్టర్ డిగ్రీ ఇన్‌పవర్ సిస్టమ్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడయ్యారు.ప్రస్తుతం, నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, తాడేపల్లిగూడెం, ఆంధ్ర ప్రదేశ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. మారుమూల గ్రామం నుండి ఐఐటీలో మాస్టర్ అండ్ డాక్టరేట్ పట్టా పొందినందుకు తండా వాసులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



మండలంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

నవతెలంగాణ-ఖానాపురం

భారీ వర్షాలు కురవడంతో నీటి నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామాలలోని ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా, నీటి నిల్వ ఉన్నచోట దోమలను అరికట్టేందుకు పంచాయతీ అధికారులతో సహా ఇతర శాఖల అధికారులు ఆయిల్ బాల్స్‌ను వేస్తున్నారు. సైడ్ డ్రైయిన్స్‌లలో దోమల నివారణ మందులు పిచికారి చేస్తున్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీరును అందించే విధంగా ప్రతి శుక్రవారం గ్రామాలలో ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్ర పరిచి నీటిని క్లోరినేషన్ చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అరికట్టేందుకు దోమల నివారణ ఒక్కటే మార్గమని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి ఆదర్శపాఠశాలలో విధులను నిర్వహిస్తున్న భూక్య రవి (పి.జి.టి.) 2024-2025 సంవత్సరానికిగాను ములుగు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రవి రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ఇలాంటి అవార్డులను అందుకో వాలని ఆశిస్తూ, ఈ మండలం నుండి ఒకే ఒక వ్యక్తికి ఈ అవార్డు దక్కిందని మొత్తం ములుగు జిల్లా నుండి 15మంది ఎంపికయ్యారని, ఉపా ధ్యాయ వృత్తిని స్వీకరించి అంకితభావంతో పదేండ్లుగా అందరికి ఆదర్శంగా నిలుస్తూ జిల్లా స్థాయిలో కలెక్టర్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, జిల్లా విద్యాశాఖాధికారి ఫణి చేతుల మీదుగా అవార్డును అందుకున్నందుకు గాను అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.



న్యాస్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్

నవతెలంగాణ వరంగల్

న్యాస్‌లో మెరుగైన ఫలితాలు సాధించి వరంగల్ జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ నోడల్ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాలు, కస్తూరి బాగాంధీ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్స్ కు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రాథమిక తరగతులలో ఎఫ్ఎల్ఎన్, ఉన్నత తరగతులలో ఎల్ఐపి కార్యక్రమాలను పటిష్టంగా అమలుపరస్తూ విద్యార్థుల అభ్యసన స్థాయిలను పెంపొందించాలన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధను కనబరుస్తూ బోధన అభ్యసన ప్రక్రియలు నిర్వహించాలన్నారు. జిల్లా అక్కడ మీకు మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి కార్యక్రమాలలో ఈ సంవత్సరం వచ్చిన మార్పులను తప్పకుండా తరగతి గదులలో నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో వర్క్ బుక్స్ అమలు పరుస్తూ ప్రాక్టీస్ పేపర్లను తప్పనిసరిగా చేపించాలని,ఉన్నత పాఠశాలలో ఎల్ఐపి లక్ష్యాలకు అను గుణంగా విద్యాబోధన జరిపి ప్రతి ఉపాధ్యా యుడు తప్పనిసరిగా డైరీ రాయాలని అన్నారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 10, సెప్టెం బర్ 20, నవంబర్ 8 తేదీలలో న్యాష్ ప్రాక్టీస్ పరీక్షలు నిర్వహించడానికి విద్యార్థులను విషయాల వారీగా సంసిద్ధులను చేయాలని, నవంబర్ 19న నిర్వహించే జాతీయ స్థాయి న్యాస్పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ఎన్, ఎల్ఐపిలో వచ్చిన మార్పులను రిసోర్స్ పర్సనల్ చలమల్ల నాగేశ్వరరావు, ఏవిఆర్ చార్యు లు పాల్గొని వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు ఫ్లోరెన్స్, సుభాష్, విజయ్ కుమార్ వేణుగోపాల్ జిల్లా సైన్స్ ఆఫీసర్ కట్ల శ్రీని వాస్ మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, రంగయ్య, రత్నమాల, చదువుల సత్యనా రాయణ, డిసిఇబి సెక్రెటరీ కష్ణమూర్తి పాల్గొన్నారు.



రైతులు పంటల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ

నవతెలంగాణ-ఖానాపురం

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు వరి సాగు, పత్తి సేద్యం చేసే రైతులు తమ పంట సాగులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మండలంలోని రంగాపురం గ్రామంలో పత్తి చేలను, వరి పొలాలను సందర్శించారు. అనంతరం వారు ఎడతెరిపిలేని వర్షాల కారణంగా పత్తిలో, వరిలో తక్షణమే చేపట్టవలసిన వ్యవసాయ కార్యక్రమాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అధిక వర్షాల కారణంగా పంటలో బ్యాక్టీరియా ఆకుఎండు తెగులు, ఇతర శిలీంధ్ర కారక రోగాలు ఆశించడమే కాకుండా అవి వ్యాప్తి చెంది పంటను నాశనం చేస్తుందని అన్నారు. అందుకు అనుగుణంగా వర్షాలు ఆగిపోయిన వెంటనే రైతులు పంట పొలాలకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రాములు, ప్లాంటోమైసిన్ 1 గ్రాము, ఒక లీటర్ నీటికి కలిపి... వరి పంటకు పిచికారి చేసుకోవాలని తెలిపారు. తద్వారా వివిధ రకాల తెగుల్ల యొక్క వ్యాప్తిని నివారించవచ్చని పేర్కొన్నారు.పంట రుణమాఫీ ఫిర్యాదు దరఖాస్తుల స్వీకరణ, ఫ్యామిలీ గ్రూపింగ్, యాప్‌లో అప్లోడింగ్ కార్యక్రమాలను పరివేక్షించారు. అనంతరం ఎరువుల దుకాణముల తనిఖీ చేశారు. ఎరువు విక్రయాలు కచ్చితంగా ఈ పాస్ ద్వారానే జరపాలని అన్నారు. గరిష్ట ధరను మించకుండా రైతులకు అమ్మకాలు జరపాలని ఎరువుల డీలర్లను ఆదేశించారు. పంట రుణమాఫీలోని సమస్యలు వ్యవసాయ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ లతో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని వెంకట్రామ జంక్షన్‌లో పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ-కొండా మురళి దంపతుల ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కాంగ్రెస్ నాయకులు సందెల రాజు, జంగం ప్రభాకర్, పప్పు వేణు, మంద శ్రీనివాస్, పోలేపాక విశాల్ బాబు, రామకష్ణ, సర్దార్ జస్వీర్ సింగ్, సదానందం, యాకూబ్, నాగరాజు, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలని విద్యార్థుల ర్యాలీ

మట్టి వినాయక విగ్రహాలను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ శుక్రవారం శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థులు లేబర్ కాలనీ 100ఫీట్ల రోడ్ నుండి చింతల్ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల నీరు కలుషితమై చెరువులో ఉన్న జలచరాలు పక్షులు పశువులు నీటిపై ఆధారపడిన మనుషులకు తీవ్ర నష్టం చేకూరుతుందన్నారు. ర్యాలీలో లేబర్ కాలనీకి చెందిన సిద్ధార్థ పబ్లిక్ స్కూల్, ఆక్స్ ఫర్డ్ స్కూల్, గొర్రెకుంట ప్రాంతానికి చెందిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శుక్రవారం ఖిలా వరంగల్ తూర్పు కోటలో కార్పొరేటర్ సువర్ణ సురేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కొండా దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతి ఇంటికి మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య, కాంగ్రెస్ నాయకులు బెడద వీరన్న, సంగారబోయిన చందర్, బండారి శ్రీను, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, ఎల్లయ్య, కేశవరాజు, రాజు, ప్రతాప్, కరుణాకర్ పాల్గొన్నారు.



అసమానతలు, రుగ్మతలను రూపుమాపాలి

నవతెలంగాణ-నెక్కొండ

బాలికల పట్ల జరుగుతున్న అసమానతలను, బాల్యవివాహాలు తదితర అంశాల పట్ల సామాజిక స్పృహతో మనమంతా పని చేయాలని చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పద్మలత అన్నారు. యునెసెఫ్ సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్నేహ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని భారతి మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పద్మలత హాజరై మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలతో సంఘాలను చేస్తూ వారికి మంచి చెడు వివరణలు తెలియజేస్తూ, కౌమార బాలిక గ్రూపులు ఏర్పాటు చేయడంలో తల్లిదండ్రులను ఒప్పించడంతో పాటు, పిల్లలకు అన్ని తెలుసు అనే భావన నుండి వారికి ఎన్నో విషయాలు తెలియజేసిన బాధ్యత ఫెసిలిటేటర్‌గా వీవోఏలకు ఉందన్నారు. పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళల కోసం ఎన్నో విజయాలు సాధించగా కిషోర బాలికల విషయంలో కూడా విజయాలు సాధిస్తారని, ఆ దిశలో మండలానికి మంచిపేరు తీసుకు రావాల్సిందిగా వీవోఏలను కోరారు. మండలంలో అన్ని లైన్ డిపార్ట్మెంట్స్తో సమన్వయపరుస్తూ కిషోర బాలికల కోసం పనిచేయాల్సిందిగా పిలుపునిచ్చారు. మండల ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న ఉన్న బాలబాలికలు 20 శాతం జనాభాలో ఉన్నారని, అత్యధికంగా మన భారతదేశంలోని మన తెలంగాణ రాష్ట్రంలో 7.65 లక్షల బాల బాలికలు ఉన్నారన్నారు. 15 -18 సంవత్సరాల వరకు ఉన్న బాలికల కోసం ప్రత్యేక స్నేహ సంఘాలు ఏర్పాటు చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. కౌమార దశలో ఉన్న పిల్లలు రేపటి భావిభారత భవితవ్యానికి, ఆధునిక భారతదేశానికి, మార్గదర్శకాలని, వారి భవిష్యత్తును శ్రద్ధగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వాళ్ల సమస్యలను, సవాళ్లను, రుగ్మతలను గుర్తించి ఆ దిశలో వారిని విజేతలుగా తీర్చిదిద్దడానికి బాలిక సంఘాలు ప్రముఖ పాత్ర వహించాలని తెలిపారు. బాల్యాన్ని గుర్తుతెరిగి, వారికి ఒక ఒక మార్గ నిర్దేశం చేయాల్సిందిగా ఏపీఎం శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు నర్సింహాస్వామి, సీసీలు రవీందర్, ఏకంబ్రాం, మాణిక్యం, శారదా, వెంకటయ్య, మండల సమాఖ్య ఓబీ నాగరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఐసీడీఎస్ సీడీపీఓ మల్లీశ్వరి

నవతెలంగాణ-గోవిందరావుపేట

తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఐసీడీఎస్ తాడ్వాయి సెక్టార్ సీడీపీవో జి మల్లేశ్వరి అన్నారు. మండలంలోని పసర గ్రామంలో శుక్రవారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ అందుబాటులో దొరికే తక్కువ ఖర్చుతో కూడిన ఆహార పదార్థాలు ఎక్కువ పోషకాలు కలిగిన కూరగాయలు, ఆకుకూరల గురించి వివరించారు. చిరుధాన్యాల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం, పౌష్టికాహారం సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శారద, ఈవో శ్వేత, ఏఎన్ఎం సుజాత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తల్లులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం (ఐటీడీఏ) : గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే రక్తహీనత తగ్గి శిశువులు ఆరోగ్యంగా జన్మిస్తారని ఐసీడీఎస్ సీడీపీవో ప్రేమలత అన్నారు. పోషణ్ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీడీపీవోతో పాటు ఎంపీడీవో రాజ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్లు ప్రైవేట్ ఆస్పత్రులను సందర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలు పిల్ల తల్లులు కిశోర బాలికలకు పలు సూచనలు చేశారు. అనంతరం నేతాజీనగర్ ఎంపీఎస్ పాఠశాలను సందర్శించి కిషోర బాలికలు చిన్నారులకు రక్తహీనత వల్ల ఏర్పడే వ్యాధులను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.



అనుమతులు లేకుండా ఇసుక తరలించొద్దు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై బి. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తెల్లవారుజామున ట్రాక్టర్లలో ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా నెక్కొండవైపు తరలిస్తుండగా పక్క సమాచారం మేరకు పట్టుకున్నట్లు చెప్పారు. తదుపరి చర్యల నిమిత్తం పర్వతగిరి తహసిల్దార్‌కు అప్పగించినట్లు వివరించారు. తహసిల్దార్ టి. వెంకటస్వామిని వివరణ కోరగా నాలుగు ట్రాక్టర్లకు ఫైన్ విధించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా ఇసుక అక్రమ దందా నడిస్తే తమకు సమాచారం అందించాలని చెప్పారు.

శ్రీసంత్ సేవాలాల్ జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించాలని ఎంపీ ఈటలకు వినతి

నవతెలంగాణ-ములుగు

శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 న జాతీయ సెలవు దినం ప్రకటించాలని ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కలిసి వినతి పత్రం అందించారు.ములుగు జిల్లాకు వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్‌కు సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. దీంతో ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ ఫిబ్రవరి 15న జాతీయ సెలవు దినంగా ప్రకటించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోరిక సునీల్ నాయక్, పాడియా కుమార్, పాల్తీయ సారయ్య తదితరులు పాల్గొన్నారు.



కల్లుగీత కార్మికుల హక్కుల సాధనకు పోరాడుదాం

నవతెలంగాణ-ములుగు

బైరు మల్లయ్యగౌడ్ స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కులకై పోరాడుతామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,నాయకు కారు పోతుల యాదగిరి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు కీర్తి శేషులు బైరి మల్లయ్యగౌడ్ 4వ వర్ధంతి కార్యక్రమం కునూరు సాగర్‌గౌడ్ అధ్యక్ష తన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ వేలం పాటల విధానం రద్దు, సొసైటీల ఏర్పాటు, ఎక్స్ గ్రేసియా, పెన్షన్ తదితర హక్కుల సాధనలో బైరి మల్లయ్యగౌడ్ పోరాటం స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్పిపల్లి కుమార్‌గౌడ్ కునూరు అశోక్‌గౌడ్, పులి ప్రకాష్‌గౌడ్, మండ బిక్షపతిగౌడ్, ఐలి రాజేందర్‌గౌడ్, జనగాం శ్రీనివాస్‌గౌడ్, కోలా సదానందంగౌడ్, నాగరాజుగౌడ్, గుండెబోయిన రాజుగౌడ్, పంజాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



'కీవీ'లో పర్యావరణహిత వినాయకుల తయారీ

నవతెలంగాణ-వరంగల్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీమాబాద్ ప్రాంతంలో గల కీవీ పాఠశాల యాజమాన్యం పిలుపుమేరకు విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ హిత గణ నాథులను వివిధ రూపాలలో తయారుచేశారు. అందులో ఆ చక్కగా తయారు చేసిన విద్యార్థి విద్యార్థినిలకు బహు మతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పల్ సతీష్ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యా వరణహిత వినాయకులని ఉపయో గించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కత్రిమ రంగులను ఉపయోగించడం వల్ల అవి నీటిలో హానికరమైన రసాయనాలను వెదజల్లి నీరు కలుషితం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసిరజని పాల్గొన్నారు.



'భూమి అక్రమ పట్టాకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్ర మల్లయ్య అనే రైతు మరణించక ముందే మరణించినట్లుగా పత్రాలు సష్టించి సర్వే నెంబర్.185/7/1లో (1.025) ఒక ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తిపై సహ కరించిన వ్యక్తులు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ గారికి ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లం దాస్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైతు చనిపోక ముందే చనిపోయినట్లుగా పత్రాలు సష్టించి ఆక్రమంగా పట్టా చేసుకోవడం హేమమైన చర్యగా భావించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు విచారణ జరిపించి నిరుపేద రైతుకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడవలసిన బాధ్యత స్థానిక తాసిల్దార్ అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు.



సుద్ధముక్కలపై వినాయక విగ్రహాల చిత్రీకరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న మైక్రో ఆర్టిస్ట్ కాచవరపు సంధ్య సుద్ధముక్కలపై వినాయక విగ్రహాలను చిత్రీకరించింది. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వాడ వాడన మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని తన మైక్రో ఆర్టిస్టు ప్రతిభతో వినాయక విగ్రహం చిత్రంతో పాటు మట్టి విగ్రహాలను పూజించాలని, ఎకో ఫ్రెండ్లీ గణేష్, జై గణేష్ అంటూ సుద్ధముక్కలపై చిత్రీకరించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్యను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి, తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొంతి స్రవంతి,జన్నూతుల కవిత, బొజ్జ స్వప్న, కుండె రోజా రాణి, సజన, పొగాకుల రోజా, కేతిడి గౌతమి, దొంతి స్రవంతి, రోజా, లక్క శ్రావణి, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్‌తో గొర్రె మృత్యువాత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండలో మారబోయిన పెద్ద రాజుకు చెందిన గొర్రె శుక్రవారం విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడింది. సుమారు 15వేల విలువ కలిగివుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్థికసాయం అందించాలని బాధితుడి రాజు కోరారు.

గణపతి మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

రాయపర్తి ఎస్ఐ శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-రాయపర్తి

నవరాత్రులు నిర్విరామంగా జరిగే గణపతి ఉత్సవాలకు సంబంధించిన మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను ఈ విధంగా వెల్లడించారు. రోడ్డు మీద, ప్రజలు నడిచే దారిలో, ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదు అని స్పష్టం చేశారు. మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24గంటలు అందుబాటులో ఉండే విదంగా చూసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి, విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలని పేర్కొన్నారు. మండపాలను గాలికి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలి, మండపంలో ఎలాంటి మండే పదార్థాలు టపాకులు ఉంచరాదు అన్నారు. మండపం పక్కన ఒక డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని డీజేలకు అనుమతి లేదు అన్నారు. అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదు, భక్తి పాటలను మాత్రమే పెట్టుకొలని తెలిపారు. రాజకీయ ప్రసంగాలు, స్లోగన్స్, ఇతరులను రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదు అని వివరించారు. ఏదైనా అత్యవసరం నిమిత్తం డయల్ 100కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి సూచించారు.

ఓపెన్ ఇంటర్, టెన్త్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఈనెల 15 వరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ

చదువు మానేసిన అభ్యర్థులకు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం చేపడుతున్న ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్, టెన్త్‌లో ప్రవేశాలకు ఈ నెల 15వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నెక్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీలో ఇంటర్మీడియట్ ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చునని, పదో తరగతి కి అవకాశం ఉందన్నారు. పూర్తి వివరాలకు పాఠశాలలో అసిస్టెంట్ కోఆర్డినేటర్లు ముడుసు నరసయ్య, శ్రీదేవిలను సంప్రదించాలన్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీలో టెన్త్, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు అన్ని ఉద్యోగాలకు అర్హత ఉంటుందని అసిస్టెంట్ కోఆర్డినేటర్ నరసయ్య చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో....

ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వరంగల్, సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ హాజరై మాట్లాడుతూ రసాయనాలతో కూడిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, అందుకే సామాజిక బాధ్యతగా మట్టి విగ్రహాల పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం రామకష్టారెడ్డి, డీజీఎం (సివిల్) రవికుమార్, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎన్విరాన్మెంటల్ అధికారి పోషమల్లు, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మహేష్, ఏఐటీయూసీ నాయకులు మోటపలుకుల రమేష్, ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రధానం

నవతెలంగాణ -మరిపెడ

సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఉండాలంటే స్వీయ శుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రత కూడా అత్యంత ప్రధానమని మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవినాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో మండలంలోని సీతారాంతండ, బాలిని ధర్మారం, ఉల్లేపల్లి, భీచరాజపల్లి, తాళ్లకల్, ఎల్లంపేట లక్ష్మా తండ, పూసల తండలో, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకులల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో మొత్తం 220 మందికి పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. డాక్టర్ స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సతీష్ సాయి శ్రీ, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, మాధవి, నర్సయ్య, ఏఎన్ఎంలు పద్మ, రాములమ్మ, చంద్రకళ, విజయ, మోహినమ్మ, నాగమణి, ఝాన్సీ, రోజమణి, ఆశాలు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : విష జ్వరాలు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ ఓ పూర్ణచందర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.స్థానికులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపీఓ మాట్లాడుతూ... ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతు న్నాయని, డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. మెడికల్ క్యాంపు నిర్వాహకురాలు డాక్టర్ రూప, మండల హెల్త్ సూపర్వైజర్లు జిలుకర రమేష్, మంగ్త్య, మేరీ, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, పంచాయతీ కార్యదర్శి అమ్జద్, సిబ్బంది పాల్గొన్నారు.ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకట రమణ కోరారు.శుక్రవారం ఎల్బీ నగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీజేపీ అనుబంధ సంఘాల సభ్యత్వ నమోదు కార్య క్రమానికి వెంకట రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వ చ్ఛందంగా సభ్యత్వం తీసు కుంటున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదులో వరంగల్ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రత్నం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరి శంకర్, మల్లాది తిరుపతిరెడ్డి అనుబంధ సంఘాల ప్రతినిధులు కాసు శిల్ప, సరిత, రాజేశ్వరి, శ్రావ్య, మార్టిన్ లూథర్, మాదాసి రాజు, ప్రవీణ్, గోవిందసింగ్, సమీర్, ఇనుముల రాజు, రాజేష్, అపురూప రజనీష్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారంతో ఆర్థికాభివృద్ధి

నవతెలంగాణ-పర్వతగిరి

చిరు వ్యాపారాలతోనే ఆర్థిక ప్రగతి సాధించవచ్చని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని టి. సోమారం గ్రామానికి చెందిన ఎస్కే అహ్మద్ నూతన చికెన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల కన్వీనర్ బానోత్ భాస్కర్ నాయక్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే అక్బర్ పాషా, గోరుగుట్ట తండా మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్, సోమారం మాజీ సర్పంచ్‌లు ఎర్పుల శ్రీనివాస్, రాపాక రేణుక నాగయ్య నాయకులు వడ్లకొండ ఎల్లగౌడ్, సోమారం మసీద్ కమిటీ సభ్యులు సర్దార్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతా వరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. భక్తులు యంత్రాంగపు సలహాలు సూచనలు పాటించాలని ఆయన సూచించారు. జిల్లా అభివద్ధిలో రోల్ మోడల్ గా నిలవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.







మల్లయ్య స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం

- కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్రఅధ్యక్షులు బైరు మల్లయ్య స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడుదామని కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి అన్నారు. మల్లయ్య 4వ వర్ధంతి శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోపి మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. దున్నే వానికి భూమి గీచేవానికే చెట్టు అనే నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారన్నారు. వేలంపాటల విధానంరద్దు, సొసైటీల ఏర్పాటు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ తదితర హక్కులు వారి హయాంలోనే సాధించబడ్డాయి అన్నారు. నేటికీ గీత కార్మికులు వృత్తిని నమ్ముకుని లక్షలాది మంది జీవిస్తున్నారని వారి ఉపాధి మెరుగుపరిచే విధంగా వారి సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికసంఘం వారి స్ఫూర్తితో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా, కే జీ కే ఎస్ నాయకులు తాళ్లపల్లి శివరాం గౌడ్, తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, పోతుకునూరి ఉపేందర్, పల్లెర్ల లలిత, కళ్యాణి ,బూడిద అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- విగ్రహావిష్కరణలో డిఈఓ రాము



నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయవృత్తికి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎందరికో ఆదర్శప్రాయుడని వారి విగ్రహాన్ని పాఠశాలలో నెలకొల్పడం హర్షించదగిన విషయమని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ ధర్మకంచ హెచ్ఎం శ్రీనివాసరావు తన తండ్రి దామోదర్‌రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు విద్యావకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నరోజుల్లో ఉన్నత చదువులు చదివి ,యూనివర్సిటీ ఉపాధ్యాయునిగా, రాయబారిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతి వివిధ హోదాల్లో పనిచేసి ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన రాధాకృష్ణన్ విగ్రహాన్ని ప్రతిష్టించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు వారు అనుసరించిన విధానం, ఉన్నత చదువులు అభ్యసించడం ద్వారా పొందిన కీర్తిని గుర్తెరిగి క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని చదవాలని ఉద్బోధించారు.

ఈ సందర్భంగా విగ్రహ దాత శ్రీనివాస రావుని డీఈవో సన్మానించారు. ఈ, సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మానాన్న ఒక మంచి ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతో మందికి మార్గదర్శకునిగా నిలిచారని, వారి స్మారకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం నాకు అత్యంత సంతోషాన్ని కలిగించిన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ యాస్మిన్‌బీ, ఏసిజి రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు భూపతి, కరుణ,అనిత, చంద్రశేఖర్‌రావు, రమేష్, చంద్రకళ, నరేందర్, లక్ష్మీ, ఉపేందర్ రెడ్డి,లింగం శేషుకుమార్, రత్నాకర్, విజయ్, నిర్మల, తాహెరా, మసూద్ బేగం, లలిత, సత్యా సతీష్, సందీప్, రాజేష్ పాల్గొన్నారు.

మహేష్‌గౌడ్ నియామకం పట్ల శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల శుక్రవారం సాయంత్రం ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో నిర్వహించిన సంబరాల్లో కార్యకర్తలు ముసురు పడుతున్నా ఉత్సాహంగా పాల్గొన్నారు. చౌరస్తాలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలలో కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత పటిష్టంగా తయారు చేసేందుకు అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, నాయకులు డాక్టర్ రాజమౌళి, మేడే శ్రీనివాస్, ఆలేటి సిద్ధిరాములు, బొట్ల నర్సింగరావు, మోటె శ్రీనివాస్, మల్లారం రాజు గౌడ్, మిద్దెపాక సిద్దులు, మైనార్టీ నాయకులు అజారుద్దీన్, జహంగీర్, మహిళా నాయకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి హర్షం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మహేష్ గౌడ్ నియామకం పట్ల మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా అభివృద్ధి సాధిస్తుందని ప్రజలకు మరింతగా సేవలు చేసే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రాంచంద్రం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణస్వామి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్ వేరువేరు ప్రకటనల్లో మహేష్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి పొన్నంను కలిసిన దీలిప్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం

హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా శుక్రవారం రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శికేసర దిలీప్ రెడ్డి కలిసారు. వారితోపాటు ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోనసి క్రాంతికుమార్ లింగాల గణపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిటకోరు సంపత్, జిల్లా కార్యదర్శి. పడిగం మహేష్ కళ్ళే మల్లేష్.నీల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పరిహారాలను వెంటనే అందించాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇటీవల కురిసిన అధిక వర్షాలతో నష్టపోయిన లబ్ధిదారులను గుర్తించి వెంటనే పరిహారాలను అందజేయాలని జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు వినతిపత్రం అందజేశారు. వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలను గుర్తించి వెంటనే వాటికి మరమ్మత్తులు చేపట్టాలని, ఇల్లు కోల్పోయిన వారిని, పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారికి దక్కాల్సిన పరిహారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు అందాల్సిన పరిహారాలను అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. శాసన సభ్యుని వెంట బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలు జరిపే అర్హత బీజేపీకి లేదు







నవతెలంగాణ-జఫర్‌గడ్

సాయుధ పోరాటం పై మత రాజకీయాలు చేస్తున్న బిజెపికి సాయుధ పోరాట వారోత్సవాలు జరిపి నైతిక ఆరాధ లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్స వాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నక్కయాకయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్‌లు సాయుధ పోరాటాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పలు సెంటర్లలో జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అన్నారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గబ్బెట కొమురయ్య, ముత్యాల కోమల, ఇల్లందుల భారతమ్మ, దుద్దుల స్వామి, పండు, దుద్దుల లక్ష్మి, శోభ ,మంచోజు నారాయణ,నాంచర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ : తెలంగాణ రైతాంగ పోరాట పక్షోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రజలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆఫీసు ముందు మహేందర్ జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు నైజాం రాచరికాన్ని దొరల పెత్తనాన్ని పేదలపై దోపిడి విధానానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో దొరల భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములను కమ్యూనిస్టులు పేదలకు పంచారన్నారు. అంతే కాకుండా ఆ పోరాటంలో 4000 మంది అమరులైనారని వారి ఆశయాలను సీపీఐ(ఎం) ముందుకు తీసుకుపోతుందని అన్నారు.

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా ఈనెల 1 నుండి 17వరకు జరిగే కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, కడారి ఆంజనేయులు, ముప్పిడి వీరస్వామి, వేల్పుల గట్టయ్య, తాళ్లపల్లి మహేందర్, ఆమనగంటి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటపక్షోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పాలకుర్తి మండలం లోని పాలకుర్తి ,గూడూరు, తిరుమలగిరి, దర్దపల్లితో తదితర గ్రామాల్లో సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న , మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పాల్గొని మాట్లాడుతూ అమరవీరుల యాదిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ పోరాట పక్షోత్సవాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని. సెప్టెంబర్ 10న వీరనారి ఐలమ్మ వర్ధంతిని పెద్ద ఎత్తున జరపాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, ముసుకు ఇంద్రారెడ్డి, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, మచ్చుపాడు సోమన్న, చిరంజీవి, శేరి సమ్మయ్య, ఎండి మైబు, ఎండి అబ్బాస్, ఎండి గుంశ, ఏనుగతల రాజు, జీడి శ్రీను, కారు పోతుల రాజు, వేల్పుల కొమురయ్య, కుమార్, సాంబాజి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ జెండా ఆవిష్కరించారు. కరపత్రం ఆవిష్కరించి ఈనెల 17 వరకు జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే ముగింపు బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీసభ్యులు అమరారం ఎంపీ షికార్ హాజరవుతున్నారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు తూటి దేవదానం, గోసంగి శంకరయ్య, చెన్నూరిఉప్పలయ్య, సీనియర్ నాయకులు బొడ్డు యాదగిరి, దుర్గి బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తెలంగాణ రైతాంగ యాదిలో శౌర్యయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ పిలుపు ఇచ్చారు. డివిజన్ కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఇప్పగూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను పురస్కరించుకొని అమరజీవి తోడంగల (కోతి)సోమయ్య సతీమణి తోడంగల లచ్చమ్మ ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీర తెలంగాణా విప్లవ రైతాంగపోరాటం నేటికి 76 వసంతాలు పూర్తిచేసుకుంటున్నదని పేర్కొన్నారు. నాటి నైజాముదేశముఖ్ దొరలు జమీందారులు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వేత్తున కదిలారని అన్నా రు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కోడెపాక యాకయ్య, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, యార మోహన్, మారబోయిన మల్లయ్య, బి రాంబాబు, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, దైద రాములమ్మ, పోలా సుపరమేష్, కార్యదర్శులు పోలాసు కిష్టయ్య, పొగాకుయాదగిరి, తొడెంగల ఐలయ్య, రామగొని సతీష్, చట్లరాజు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేట, నక్కవానిగూడెం, లింగంపల్లి, మన్సాన్‌పల్లి, సాల్వాపూర్ మల్లు స్వరాజ్యం గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాటాల ఆమరులను తలుచుకుంటూ అమరుల స్థూపాలకు నివాళులర్పిస్తూ ఎర్రజెండాలనుఎగురవేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్‌లు మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోని ఎందరో పాల్గొని అమరులయ్యారని వారు త్యాగాలను ఎన్నడు మరువలేమన్నారు.అలాగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొనని ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి పార్టీ హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని వారి ప్రయత్నాలను తిప్పి కొట్టడంలో సిపిఎం పార్టీ ముందుంటుందని వారు అన్నారు.

మండలంలోని పోచన్నపేట గ్రామంలో బండవరం హనుమయ్య కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఎడబోయిన సాయి రెడ్డి చల్లా నర్సిరెడ్డి శ్రావణ బోయిన లక్ష్మయ్య పడమటి కేశవాపూర్ గ్రామంలో పాండరీ లా స్థూపాలకు ఘనంగా ఆ గ్రామాల శాఖ కార్యదర్శిలు పార్టీ సభ్యులు ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి





నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించు ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 1నుండి 17 తేదీ వరకు నిర్వహించు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల సందర్భంగా గురువారం జనగామ పట్టణంలోని అంబేద్కర్‌నగర్,తహశీల్దార్ ఆఫీస్ ఏరియా, రైల్వేస్టేషన్, బాణాపురం, ఏసి రెడ్డి సీపీఐ(ఎం)జిల్లా కార్యాలయం తదితర ప్రాంతాల్లో సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జనగామ కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత సభ నిర్వహించగా మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అమరవీరుల యాదిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను సెప్టెంబర్ 1 నుండి 17 వరకు జరిగే పక్షోత్సవాలను జనగామ జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు నైజాం రాచరికాన్ని దొరల పెత్తనాన్ని పేదలపై దోపిడి విధానానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతాల్లో దొరల భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములు పదిలక్షల ఎకరాల భూములను గుంజి కమ్యూనిస్టులు పేదలకు పంచారన్నారు. అంతేకాకుండా ఆ పోరాటంలో 4,000 మంది అమరులైన వారి ఆశయాలను సిపిఎం పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు. సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా అన్ని ఈనెల 17 న సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా రాజస్థాన్ రాష్ట్ర సికార్ పార్లమెంటు సభ్యులు అమ్రారామ్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ ముగింపు సభకు జిల్లా ప్రజలు, పార్టీ శ్రేణులు విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్,ఎండి.అజా రుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్య వెంకటమల్లయ్య, పందిళ్ళ కళ్యాణి,పల్లెల లలిత, శాఖ కార్యదర్శిలు బూడిది అంజమ్మ చీర రజిత, ఎర్ర రజిత, ఎండి.గౌసియా, ఎండి.నాజియా, ఏనుగుల కమల, మమత, వెంకటేష్, సిల్వర్ ఉపేందర్, మాదాసు సుధాకర్, అండాలు, ఆనంద్, కౌర్ కొండ వరలక్ష్మి, లింగాల సుగుణ, అబ్బు రేణుక, పద్మ, ఉపేంద్ర గంగారబోయిన మల్లేష్ రాజ్, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి శుక్రవారం మండలాల్లో, గ్రామ పంచాయతీలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాల్వల శుభ్రత, రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడం, పరిసరాల్లో పిచ్చి మొక్కల నిర్మూలన, గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లినీటి తొట్టెలలోని నీటి నిల్వలను శుభ్ర పరచడం, ఆశాలతో ఇంటి సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం, నీటి ట్యాంకులను శుభ్రపరిచి వాటిలో ఆయిల్ బాల్స్ వేయించుట, ఊర్లలో ఫాగింగ్ చేయించడం, డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, తదితర విష జ్వరాలు సోకకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండేలా ఇళ్లను, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త వాహనాల్లో వేయుట, వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొంటున్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన రాజలింగం గౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగంగౌడ్ తన కుమారుడు కిరణ్ కుమార్‌తో కలిసి హైదరాబాద్‌లో కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు వద్దు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్‌మెస్సేజులు పోస్టు, ఫార్వార్డ్ చేయవద్దని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠినచర్యలు తప్పవని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక విగ్రహాలను తీసుకువెళ్లే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు అవగాహన

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని అంజయ్య నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, బాలామృతం, గుడ్లు వల్ల లభించే పోషకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రమాదేవి, మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లు ప్రీ ప్రైమరీ స్కూల్ మాదిరిగానే ఉంటాయని అలాగే ఎల్‌కేజీ, యూకేజీ కూడా సెంటర్లో బోధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జితేందర్‌రెడ్డి, సూపర్వైజర్ మనోహర, అంగన్‌వాడీ టీచర్లు వనజ, జ్యోతి, కవిత, ఆయా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండలం లోని కళ్లెం గ్రామంలో పోషణ మాసం పై తల్లులకు డిడబ్ల్యూఓ అధికారి జయంతి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు పోషకాలు విలువలు కలిగిన ఆహార పదార్థాలు ,ఆకుకూరలు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం ఉపయోగాలను వివరించి ప్రీస్కూల్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ హంసమ్మ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, చంద్రం ,అంగన్వాడీ టీచర్లు వసంత, రేణుక, మంజుల ,అనిత ఆశవర్కు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-నెల్లికుదురు

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకుంటే ఆ గ్రామంలో సీజనల్ వ్యాధి నుండి అధిగమించవచ్చని స్థానిక వైద్యాధికారి డాక్టర్ నంద నాదేవి అన్నారు. మండలంలోని రావిరాల హనుమాన్ నగర్ తండా సీతారాం పురం గ్రామాలలో శుక్రవారం శానిటేషన్ చేపట్టారు. ఉచిత వైద్యం శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాగేశ్వరరావు



తో పటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ హైస్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతికి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2024-25 ఉత్తమ ఉపాధ్యాయరాలుగా అవార్డుకు ఎంపిక కాగా ఆమెను సత్కరించారు సత్కరించారు. అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ స్రవంతిని శ్రీ నారాయణ హై స్కూల్ యజమాన్యం అభినందించారు.

యాదగిరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ పాఠశాల డైరెక్టర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. యాదగిరి నీ ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కష్ణ కరస్పాండెంట్ పబ్బ శివ శంకర్ గౌడ్ డైరెక్టర్ జగన్ రెడ్డిలు అభినందించారు.

ఏకో ఫ్రెండ్లీ వినాయక ప్రదర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ రజిత ఆధ్వర్యంలో శుక్రవారం ఎకోక్లబ్ తరుపున ఏకోఫ్రెండ్లీ మట్టి వినాయక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినా యకులను అందరూ వినియోగించి పర్యావరణనాన్ని రక్షించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ మట్టి గణపతులను ఉపయోగించడం వల్ల పర్యావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చన్నారు. ఏకో క్లబ్ కన్వీనర్ అధ్యాపకులు డాక్టర్ రాజు, డాక్టర్ శ్రీనివాస్,, రమేష్, డాక్టర్ మాధురి, రవీందర్, రమేష్, రాజేందర్, మున్నయ్య, పరశురాములు,రవీందర్, మాధురి, అధ్యాపకేతర బృందం వెంకటయ్య, రవీందర్, కరీంబీ, శివ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

స్థానిక జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు బి రాజిరెడ్డి, బి ప్రభాకర్ రెడ్డి, బి తిరుపతి రెడ్డి ఎ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. ఒక్కో విద్యార్థి ఒక్కో రకమైన నమూనాలను తయారు చేసి ప్రదర్శన చేశారు. మండల విద్యాధికారి దేవనాయక్, మానిటరింగ్ అధికారి రాజగోపాల్, ఏఎస్ఓ మహాదేవపూర్ నోడల్ అధికారి డి శంకరయ్య పాల్గొని విద్యార్థులందరిని అభినందించారు. ఈ మట్టి గణపతి విగ్రహాలను నేడు ఉదయం 7గంటలకు ఉచితంగా పంపిణీ చేస్తామని ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

మంత్రి శ్రీధర్ బాబుని కోరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహాదేవపూర్

హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని అన్నారం, చండ్రుపల్లి, నాగపెల్లి కాంగ్రెస్ నాయకులు కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అన్నారం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్, భారీ వర్షాల వల్ల ఏటా అన్నారం నుండి కాళేశ్వరం ప్రధాన రహదారి వెంట చండ్రుపల్లి వాగు ఉప్పొంగి రాకపోకలు నిలిచిపోతున్నాయని అన్నారు. వాగుపై హైలెవల్ వంతెన మంజూరు చేయించాలని అన్నారు. చండ్రుపల్లి, నాగపెల్లి, మద్దుల పెల్లి, పల్లుల కుంట్లం గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. మహాదేవపూర్ మాజీ ఎంపీపీ గుర్సింగబాపు, మాజీ సర్పంచులు వేమూనూరి రమ -శేఖర్ రెడ్డి, జాడి సురేందర్, మండల కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, మాజీ ఉపసర్పంచ్ ఎలాది ఇంద్రాసేన, కాంగ్రెస్ నాయకులు నగునూరి మొండయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గని మేనేజర్‌కు బీఎంఎస్ వినతి

నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి ఏరియా కేటికే-8 ఇంక్లైన్ గని మేనేజర్ కు పిట్ సెక్రటరీ అడప రాజు అధ్యక్షతన కార్మిక సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. బీఎంఎస్ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు కోల్ ఇండియా, సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లలో కార్మిక సమస్యలపై వినతి పత్రాలు సమర్పించామన్నారు. బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వెలబోయిన సుజేందర్, కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్ , చీఫ్ ఆర్గనైజర్ బర్ల నారాయణ, నాయకులు ఎండి యూసుఫ్, కే. శంకర్, ఓరం లక్ష్మణ్ , తాండ్ర మొగిలి, కటకం స్వామి, పిట్ సహాయ కార్యదర్శి శీలం రాజు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ లో ప్రసవం

నవతెలంగాణ -కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం ముకునూరు గ్రామానికి చెందిన కుమురం రామలక్ష్మికి పురిటి నొప్పులు రావడంతో గురువారం సాయంత్రం 108 కాల్ చేయగా ముకునూర్ గ్రామానికి 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సుధాకర్ పైలెట్ చంద్రయ్య చేరుకున్నారు. 108లో మహాదేవపూర్ హాస్పిటల్‌కి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో లెంకలగడ్డ గ్రామానికి రాగానే రామలక్ష్మికి పుట్టినప్పులు ఎక్కువ కాగా అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేశారు. పండంటి అమ్మాయి పుట్టిందని, తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు. వారిని మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామన్నారు.

బీఆర్ఎస్ అండగా ఉంటుంది

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఎడ్లపల్లి గ్రామంలో బయ్య పోచమ్మ, వళ్లెంకుంట గ్రామంలో లింగంపల్లి సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, యదగిరిరావు, తాజోద్దీన్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం సబ్ కలెక్టర్‌గా శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన మయాంక్ సింగ్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబును మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఇకనుంచి సబ్ కలెక్టర్ విధుల్లో ఉండనున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ.రమణారావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని మానవాళి మనుగడకు జీవనాధారమయిన పర్యావరాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంటందని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. రమణారావు సూచించారు. శుక్రవారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో జాతీయ సేవా పథకం విభాగం, క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ రమణ రావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల పై అవగాహన కలిగి గ్రామాలలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించేవిధంగా కృషి చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ రుక్సానా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ కవిత, అధ్యాపకులు, సిబ్బంది, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మహాదేవపూర్ : మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ మడక మధు ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాలను విద్యార్థులు తయారు చేశారు. పర్యావరణహిత వినాయక చవితి జరుపుకోవాలని మధు అన్నారు. గణపతి విగ్రహాలను పిల్లలచే తయారు చేయించి గ్రామ ప్రజలకు పంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులు సరితతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనకు ఆన్లైన్ నమోదు తప్పనిసరి : ఎస్ఐలు

వినాయక విగ్రహ ప్రతిష్టాపనకు ఆన్లైన్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఎస్సైలు కే పవన్ కుమార్, చక్రపాణి, థామస్ రెడ్డి కోరారు మహాదేవపూర్, కాళేశ్వరం, పలిమెల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు మండప నిర్వాహన వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పర్యావరణ రక్షణకు మట్టి గణపతుల ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి తగ్గిన వరద

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ, మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం తగ్గింది. శుక్రవారం మేడిగడ్డ బ్యారేజ్ కి 4లక్షల,83 వేల10 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో పదులుతున్నారు. కాళేశ్వరం గోదావరి తగ్గుముఖం పట్టిందని అధికారులు తెలిపారు

అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలింపు

వ్యక్తి పై కేసు నమోదు : సీఐ నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి పై చేసిన నమోదు చేసినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం బాంబుల గడ్డ సమీపంలో ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా డీసీఎం వాహనం అనుమానాస్పదంగా కనిపించింది. వాహనంను ఆపి తనిఖీ చేయగా పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన మేకల శివకృష్ణ డీసీఎం వాహనంలో 100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. అదుపులోకి తీసుకొని విచారించగా రేగొండ మండలం జోగయ్య పల్లి గ్రామానికి చెందిన మిడిమీల దేవేందర్ తన యజమాని ఇద్దరు కలిసి బియ్యం కొన్నట్టుతెలిపారు. తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు అంగీకరించారు. శివ కృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీ పరామర్శ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గత పది రోజుల క్రితం డెంగ్యూ వ్యాధితో మరణించిన సిద్ధం రాకేష్ 11వ రోజు సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్ధం రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా కమిటీ తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గండు రమేష్, కోశాధికారి గుమ్మడి ప్రదీప్, ఉపాధ్యక్షుడు పిప్పాల రాజేందర్, భూపాలపల్లి మండల అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు కౌటం రవి, మున్నూరు కాపు సంఘం ఘనపురం మండల నాయకులు గండు కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలి : సీపీఐ

నవతెలంగాణ-బయ్యారం

చెరువులు, కుంటలు తెగి మట్టి ఇసుక మేట వేసిన పొలాలకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను సిపిఐ బందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలిపోయిన ఇండ్లకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. తెగిన చెరువులు, కుంటలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. చెరువులకు, కుంటలకు గండిపడి ఇసుక, మట్టి పొలాలలో మేట వేయడం వలన ఎకరా, రెండు ఎకరాలు ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, మేట మట్టిని తీసివేయడానికి భారీగా ఖర్చు కావడమే కాక వానాకాలం, యాసంగి పంటను నష్టపోవడం జరుగుతుందన్నారు. బాధిత రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలను సందర్శించారు. పత్తికి, మిర్చీకి రూ.50 వేలు, వరికి రూ.30 వేలు పంట నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షరాలు నాదెండ్ల పద్మ, మందనపు రాజు, పులిపాటి రాము, మల్లయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు. కేసముద్రం స్టేషన్ సరస్వతి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను తహసీల్దార్, ఎస్ఐ చేతులమీదుగా శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. గత 20 ఏళ్లుగా సరస్వతి జ్యువెలర్స్ వారు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. సరస్వతి జ్యువెలర్స్ యజమాని తంగెళ్లపల్లి భాస్కర్, తంగెళ్లపల్లి నందయ్య వోలం చంద్రశేఖర్, తవిడిశెట్టి లక్ష్మయ్య, బెజ్జం ప్రేమ్ కుమార్, చింతా కరుణాకర్, సామల నర్సయ్య వెంకటేశ్వర్లు, రాపోలు శంకరయ్య, నల్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కషి చేయాలి

మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగితేనే ఆశించిన గమ్యాన్ని చేరుకుంటారని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జాటోత్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ....కష్టాన్ని చూసి భయపడితే లక్ష్యాన్ని చేరుకోలేమని తెలిపారు. ప్రభుత్వం విద్యపై ప్రత్యేక చొరవ చూపుతుందని, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెదలాలని, దేశభక్తి, మానవతా భావాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరెక్టర్లు ఎం. సాగర్, బి. శ్రీను, అధ్యాపకులు రజిత, సంధ్య, సునిత విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుగులోత్ తులసి రామ్‌నాయక్ అందజేశారు. గ్రామంలోని పలువురికి మాజీ ఎంపీ మాలోత్ కవిత సహకారంతో కుడికాల సుశీల, ముత్యం లలిత, గుగులోత్ రజితకు రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యం సుధాకర్, కుడికాల గోపాల్, దార్ల రాములు పాల్గొన్నారు.

సమగ్ర సమాచారానికి యు డైస్ ప్లస్

మండల నోడల్ ఆఫీసర్ ఏ రాందాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారానికి ఆయువుపట్టు లాంటిది యుడైస్ ప్లస్ అని మండల నోడల్ ఆఫీసర్ ఏ రాందాస్ అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యుడైస్ ప్లస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుడైస్ ప్లేస్ ద్వారా ఆన్లైన్లో పాఠశాల ప్రొఫైల్ ఫెసిలిటీస్ , ఉపాధ్యాయుల, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల, సమాచారాన్ని పారదర్శకంగా ఉన్నది ఉన్నట్లు పొందుపరచాలని తెలిపారు. యుడైస్ ప్లేస్ లో పొందుపరిచిన విద్యార్థుల సంఖ్య ఆధారంగానే వారికి ప్రభుత్వం నుండి ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు మధ్యాహ్న భోజనం తదితర ఉచిత సౌకర్యాలు అందుతాయని తెలిపారు సోమవారానికల్లా ఆన్లైన్ ప్రక్రియ పూర్తవాలని సూచించారు. అనంతరం మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్ ఉపాధ్యాయులకు యుడైస్ ప్లేస్ సైట్‌పై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జీవన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పిలు ఏ భాస్కరరావు, డి రవి, బి వీరస్వామి, జె కవిత, బి కవిత కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడికి అండగా తోటిమిత్రులు

నవతెలంగాణ-గార్ల

ఖమ్మంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన మిత్రుడు నరసింహారావు కుటుంబం వరదల తాకిడికి గురైందని తెలుసుకున్న స్థానిక జడ్పిఎస్ఎస్ పాఠశాలకు చెందిన 1987-88 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం చేయూతనిచ్చారు. ఆర్థిక సహాయం తో పాటు నిత్యావసర వస్తువులను అందించి దాతృత్వం చాటుకున్నారు. గార్ల పట్టణానికి చెందిన గడ్డం నరసింహరావు జీవనోపాధికై ఖమ్మం రాజీవ్ నివాసముంటున్నారు. ఇటీవల వరదలలో సర్వం కోల్పోయిన కష్టాలలో ఉన్నాడని తెలుసుకున్న పూర్వ విద్యార్థులైన మిత్రులు కలిసి 13 వేల రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు,10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. స్నేహితులు వడ్లమూడి నాగేశ్వరరావు, గంజి రవిశంకర్,టి.చంద్రశేఖర్ గౌడ్, హన్మంత, సిహెచ్. సాంబశివరావు తదితరులు ఉన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డే

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలో జర్నలిస్ట్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య జర్నలిస్టులకు శుక్రవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, ప్రముఖ వాసవి క్లబ్ సభ్యులు, ఆర్య వైశ్యులు నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టు తాటికొండ సదాశివరావు, ఇతర విలేకర్లు ఇమ్మడి రాంబాబు, చౌడవరపు రాము, మహంకాళి వెంకటేశ్వర్లు, నాళ్లం శ్రీనివాసు, నవీన్, సెట్టి శ్రీనివాసు, వెంకటరమణ, వజినిపల్లి అనిల్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకర్లకు మెమెంటో అందజేశారు. వాసవి క్లబ్ రీజియన్ మచ్చ సురేష్, తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జల అనిల్ కుమార్, ఆర్య వైశ్య సంగం అధ్యక్షులు మచ్చ సోమయ్య, కొమరవెల్లి లింగమూర్తి, చిదిరాల కష్ణమూర్తి, గుండ వెంకటేష్, రే పూరి శ్రీనివాసు, రెగూరి శ్రీను, దారం మధు, యువజన క్లబ్ బాధ్యులు సాయి, చిదిరాళ నిఖిల్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నెల్లికుదురు

బంజర నుంచి మునిగల వీడు గ్రామం వరకు రోడ్డు గుంతల మయంగా మారిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి మునిగేల వీడు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) మండల నాయకుడు ఈసంపల్లి సైదులు కోరారు. శుక్రవారం గ్రామస్తులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు నిలుపుదల చేయడంతో బంజర సింగారం, బొజ్జన్న పేట, భీమ్లా తండా నుంచి వస్తున్న విద్యార్థులు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అకాల వర్షం వల్ల వలన జయరామ్ తండ వద్ద బావి అంచులు కోతకు గురైనట్టు చెప్పారు. దీంతో బస్సు రావడం లేదని, తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఇసంపేల్లి పవన్ .సిద్దు వంశీ జీవన్ అమూల్య శ్వేత స్నేహిత పాల్గొన్నారు.

ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి.

నవతెలంగాణ నెల్లికుదురు

చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని 10న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సంఘం పిలుపునిచ్చిందని అన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మరిపెల్లి పూర్ణ జిల్లా సహాయ కార్యదర్శి పొడకండి శేఖర్, మండల నాయకులు రత్నపురపు యాకయ్య, వీరభద్రం, వారిపెల్లి వెంకటేష్, రత్నపురపు భీమన్న తదితరులు పాల్గొన్నారు.

బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం స్టేషన్ పట్టణంలో నాలుగు రోజుల క్రితం అకాల వర్షం కారణంగా పట్టణంలోని అనేక వీధుల్లో వర్షపు నీరు చేరి కంటిమీద కునుకు లేకుండా చేయడం జరిగింది. ఇంటిలోని బియ్యం నిత్యవసర వస్తువులు, సరుకులు తడిసి ముద్దయ్యాయి. వాటిని చూసి చలించిన కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్‌నాయక్ వరదలో మునిగి పోయిన కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు. ప్రాథమిక పాఠశాల పక్కన వీధిలోని, జిల్లా పరిషత్ పాఠశాల వీధిలోని 35 కుటుంబాలకు 25 కిలోల బియ్యం , నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బానోత్ బుడ్డా నాయక్ ,ముత్యాల శివకుమార్ ,రఫీ ,శీలం సత్యనారాయణ ,నల్ల కిరణ్, నర్సింగ్ వెంకన్న, బానోత్ దేవేందర్ నాయక్, గొట్టం లక్ష్మీనారాయణ, ముల్క మురళి, మురళి టెంట్ హౌస్, మహమ్మద్ అలీ, వీరన్న పాల్గొన్నారు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉం టామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. చిట్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగులగాని రజనీకాంత్ తండ్రి వెంకట సోములు(65) వృద్ధాప్యంతో మృతిచెందారు. మృతుడికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మండల సీనియర్ నా యకులు దుంపల శ్యామ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, బానోత్ వెంకన్న, మద్దెల యాకన్న, గ్రామ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రాంచరణ్ తేజ్, తొర్రూరు పట్టణ యూత్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ నాయక్‌ను కలిసిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మచ్చర్ల శివారు తార్య తండాలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను శుక్రవారం టీయూడబ్ల్యూజే(ఐజే యు) గూడూరు మండల కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హుస్సేన్ నాయక్‌ను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించడం జరి గింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. గూడూరు ఏజెన్సీ మండలంలో జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూ ములు కేటాయించేందుకు కృషి చేయాలని కోరగా హుస్సేన్‌నాయక్ సాను కూలంగా స్పందించారు. ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూములు మంజూరు అయ్యేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నిష్పాక్షిత పాతంగా వార్తల సేకరణ చేసి జర్నలిస్టులు ప్రజల పక్షం నిలువాలని పి లుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులు సమాజాభివద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయు డబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షులు గుర్రపు యకాంబ్రం, జిల్లా ఉపా ధ్యక్షులు కోరె పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్, మం డల కోశాధికారి కుందూరు కరుణాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బోడ రాజు, మండల సహాయ కార్యదర్శులు ఎండి యాకూబ్ అలీ, ఈసం సురేష్, కార్యవర్గ సభ్యులు సదువాల వీరస్వామి, భూక్య నరసింహ, బానోత్ నరసింహ, భీమగాని యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల కురిసిన వర్షాలకు వరదలో చిక్కుకున్న రావిరాల గ్రామ వరద బాధితులకు నిత్యవసర సరుకులను అందించినట్లు మదనతుర్తి గ్రామ యువ నాయకులు గోపగాని మల్లేష్ బేతమల్ల వెంకటరమణ గోపగాని శ్రీని వాసులు తెలిపారు. శుక్రవారం వరద బాధితుల కుటుంబాలను సందర్శించి 140 కుటుంబాలకు వస్తువులు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మదనతుర్తి గ్రామంలో కొంతమంది యువకులను కలిసి కొన్ని చందాలు వసూలు చేసి వారి సొంత డబ్బులు కలిపి సుమారు 200 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, సుమారు 6 క్వింటాళ్ల బియ్యం అందించినట్లు తెలిపారు. బేతమల్ల ప్రేమ్‌కుమార్, ప్రవీణ్, కావేరి మంగి, రామ్మూర్తి గోప గాని వంశీ, గోపగాని మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల వ్యాప్తిని నివారించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని తాళ్లపూసపెల్లి గ్రామంలో విష జ్వరాల వ్యాప్తిని నివారించాలని ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు వెంకన్న కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలు రాకముందే విష జ్వరాలు ప్రబలాయన్నారు. చికున్‌గున్యా ,డెంగ్యూ,టైఫాయిడ్, మలే రియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి నివారణ చర్యలు చేయాలన్నారు. పార్టీ నాయకులు తులసి మొగ్గ వెంకన్న, గండ్రకోట వెంకటేష్, దొంతరపోయిన సరిత, గొడుగు మునిత, కళావతి , కాగిత, గుండెల శారద, గండ్రకోట సరిత, ఉమా, కవిత, కళావతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణకు గురవుతోంది : సీపీఐ

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి జ్యోతిరావు పూలే సెంటర్ వరకు ఉన్న ఫ్లైఓవర్ సంబంధింత ఆర్అండ్‌బి రోడ్డు ఆక్రమణకు గురవుతుందని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరిశేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఫ్లైఓవర్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భవిష్యత్తులో ప్రయాణికుల నిమిత్తం రోడ్డుకు విస్తరణ చేయాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలాన్ని కొంతమంది ఆక్రమణ గురిచేస్తూ నిర్మాణం చేపడుతున్నారని చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ఎస్కే ఇమామ్ ,జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. మావో సెటూంగ్ వర్ధంతిని జరపండి

సిపిఐ ఎంఎల్ ప్రజాబంద మాస్ లైన్

నవతెలంగాణ-తొర్రూరు

మార్క్ స్ట్ మహాపాధ్యాయుడు జనచైన మహానేత మావోసెటూ%శీ%గ్ 48వ వర్ధంతిని సెప్టెంబర్ 9న ప్రభుత్వాల హామీల అమలుకై పోరాడు దినంగా జరపాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంద) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూర్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ దేశంలోని 45 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా పేదలు మరింత పేదరికంలో మగ్గుతున్నారన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అటుకెక్కించారని ఆరోపించారు. కమ్యూనిస్టు సిద్ధాంత ఆలోచనలో నేటి యువత చైతన్యవంతమై వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలని అన్నారు. తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య, శ్రీరాం పుల్లయ్య ఎస్ వెంకన్న సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు నిర్మించి ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నెల్లికుదురు

బారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన వారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలని, నష్టపోయిన ప్రతి రైతుకు రూ.50,000 ఇవ్వాలని, కౌలు రైతుకు కూడా నష్టపరిహారాన్ని అందించాలని సీపీఐ(ఎం) మండల నాయకుడు ఈసంపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం దెబ్బతిన్న పంటను ఆయన పరిశీలించిన అనంతరం కూలిన ఇండ్లను పరిశీలించే కార్యక్రమాన్ని చేపట్టారు. అకాల వర్షాలు కురవడం వల్ల పంట పొలాలు దిబ్బతిన్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చూడాలన్నారు. సత్యనారాయణ, ఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

లీడర్స్ వీక్ తో కలిసి టీచ్ ఫర్ ఇండియా టీచర్స్ డే

హైదరాబాద్: ఉపాధ్యాయులను స్మరించుకునేలా, బాలల్లో విద్యా సమానత్వం కోసం పనిచేస్తున్న టీచ్ ఫర్ ఇండియా లీడర్స్ వీక్ని నిర్వహించింది. భారతదేశం వ్యాప్తంగా తక్కువ ఆదాయాన్ని గడిస్తున్న సముదాయాలలోని విద్యార్థులను ప్రేరేపించి, సాధికారత కల్పించేందుకు విభిన్న రంగాలకు చెందిన 200 మంది ప్రభావవంతమైన వ్యక్తులను ఈ కార్యక్రమం ఒక్క చోటుకు చేర్చింది. నారాయణ్ మూర్తి, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ యంగ్ గ్లోబల్ లీడర్ డాక్టర్ రితేష్ మాలిక్, ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, బోర్డ్ మెంబర్ ఆదిత్య ఘోష్, మేక్మైట్రిప్ వ్యవస్థాపకుడు, సీఈఓ దీప్ కల్రా, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు ఆకాశ్ చౌదరి, పేయూ సీటీఓ నరేంద్ర బాబు, ఎన్డీటీవీలో మాజీ ఎడిటర్ సోనియా సింగ్, ఐఆర్ఎస్ అధికారిణి సుసాన్ థామస్, ఏఐ అడ్వైజరీ క్లౌడ్ టీసీఎస్ మరియు కన్సల్టింగ్ గ్లోబల్ హెడ్, వంటల ప్రభావశీలి క్రిష్ అశోక్ తో పాటు వివిధ రంగాలకు చెందిన సంజనా సాగి, లక్ష్మి మంచు, వరుణ్ గ్రోవర్, కేతకి మాతేగాంకర్ వంటి ప్రముఖులు అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబయి, పుణె, కోల్కతాలోని టీచ్ ఫర్ ఇండియా తరగతి గదులను సందర్శించారు.

ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్ లో నాని ముచ్చట్లు

హైదరాబాద్: నేచురల్ స్టార్ గా పేరుపొందిన తెలుగు నటుడు నాని ఇటీవల ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్‌లో కనిపించారు. ఈ ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో నాని అనే తన ముద్దుపేరు గురించి, మరచిపోలేని ఫ్యాన్ ఇంటరాక్షన్ గురించి, భవిష్యత్తులో తను కలిసి పనిచేయాలని కలలు కనే నటులు, దర్శకుల గురించి ఇలా మరెన్నో విషయాల గురించి ఓపెన్ అయ్యా రు. నేచురల్ స్టార్ అనే ట్యాగ్ రావడం గురించి అడిగినప్పుడు, "ఇది కేవలం ఒక ప్రత్యేకమైన పాత్ర కాదు, ఒక ప్రక్రియ. మొదట్లో నేను ఎంచుకున్న సినిమాలు, నేను అనుసరించిన నటనా శైలి వల్ల నన్నందరు 'సహజ నటుడు' అంటే నేచురల్ యాక్టర్ అని పిలవడం మొదలుపెట్టారు. జండా పై కపిరాజు దర్శకుడు మొదట 'నేచురల్ స్టార్ నాని' అనే టైటిల్ కట్ పెట్టాడని, ఆ తర్వాత భలే భలే మగాడివోయ్ అనే బ్లాక్ బస్టర్ కామెడీకి కూడా 'నేచురల్ స్టార్' అనే టైటిల్ కూడా పెట్టాలనుకుంటున్నానని దర్శకుడు చెప్పాడు. మొదట్లో అతను జోక్ చేస్తున్నాడని అనుకున్నాను. కానీ, కొంత పట్టుబట్టి డైరెక్టర్ అ టైటిల్ ఉపయోగించాడు. ఇంకా అ సినిమా విజయం తర్వాత ప్రేక్షకులు ఆ ట్యాగ్ ను ఆదరించారు.

3 ఫ్లాగ్‌షిప్ డిజైనర్ స్టోర్స్ ప్రారంభం

హైదరాబాద్: ఇప్పుడు హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద డిజైనర్ హబ్ అవతరించింది. దానికి కారణం భారతదేశంలోనే ప్రముఖ డిజైనర్లుగా పేరుపొందిన రాహుల్ మిశ్రా, అబ్రహం, ఠాకూర్ - సత్యపాల టీమ్ ఇక్కడ తమ ఫ్లాగ్‌షిప్ స్టోర్స్ని ప్రారంభించారు. ఇవి హైదరాబాద్లోని సత్వా సిగ్నేచర్ టవర్లో ఏర్పాటు చేశారు. ఈ ల్యాండ్మార్క్ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ ఈ ఫ్యాషన్ ల్యాండ్స్కేప్ సరికొత్తగా పునర్నిర్వచించబడుతుంది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో లగ్జరీ రిటైల్, హై-ఎండ్ డిజైన్కు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుంది. అత్యంత కష్టమైన హస్తకళకు, వస్త్రాల వినూత్న వినియోగానికి ప్రసిద్ధి చెందిన రాహుల్ మిశ్రా తన స్పెషల్ కలెక్షన్ను హైదరాబాద్కు తీసుకువచ్చారు. ఆయనతో పాటు ప్రఖ్యాత అబ్రహం అండ్ ఠాకోర్ లేబుల్ వెనుక ఉన్న క్రియేటివ్ విజనరీస్ అయినటువంటి డేవిడ్ అబ్రహం, రాకేష్ ఠాకోర్ కూడా తమ స్పెషల్ కలెక్షన్ ను హైదరాబాద్ వాసుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు.

మెక్డొనాల్డ్స్, సీఎస్ఐఆర్-సిఎఫ్ఆర్ఐ భాగస్వామ్యంలో మల్టీ-మిల్లెట్ బన్

ముంబయి: వెస్ట్ ఫుడ్ వరల్డ్ ద్వారా నిర్వహించబడుతున్న మెక్ డొనాల్డ్స్ ఇండియా (వెస్ట్ అండ్ సౌత్), అద్భుతమైన మల్టీ-మిల్లెట్ బన్ను విడుదల చేసేందుకు కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మకమైన ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, సీఎస్ఐఆర్ - సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎఫ్ఆర్ఐ)తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ ప్రత్యేకమైన, మొట్టమొదటి భాగస్వామ్యం, సీఎస్ఐఆర్ -సిఎఫ్ టిఆర్ఎస్ఐ నైపుణ్యం, పోషక ఆహార ఎంపికలను అభివృద్ధి చేయడంలో మెక్డొనాల్డ్ నిబద్ధతతో కలిపి ఆహార ఆవిష్కరణలో కొత్త శకాన్ని సూచిస్తుంది. జాతీయ పోషకాహార వారోత్సవం సందర్భంగా, ఈ ముఖ్యమైన ముందడుగు మెక్ డొనాల్డ్ పోషకాహార ప్రయాణంతో సమలేఖనం చేయబడింది, తమ ఉత్పత్తుల పోషకాహార ప్రొఫైల్ను మెరుగుపరచడంలో దాని నిబద్ధతను బలపరుస్తుంది.

గిగ్ వర్కర్స్ కోసం హెచ్డీఎఫ్సీ ఫైనాన్షియల్ సూట్ గిగా ప్రారంభం

ముంబయి: భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ నేడు గిగా (జీఐజీఏ)ని ప్రారంభించింది. ఇది గి వర్కర్లు/ఫ్రీలాన్సర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉత్పత్తులు, సేవల పూర్తి ఆర్థిక సూట్. మొదటిగా, ఫ్రీలాన్సర్ల అవసరాలను అర్థం చేసుకునేందుకు బ్యాంక్ లోతైన వినియోగదారు పరిశోధన అధ్యయనాన్ని నిర్వహించింది. దాని ఆధారంగా, ఫ్రీలాన్సర్ల అవసరాలను తీర్చేందుకు అనుకూలీకరించిన ఉత్పత్తులు, సేవలను అందించే డిజిటల్ ఫస్ట్ ప్రోగ్రామ్ గిగాను ప్రారంభించింది. నిర్వహణ కన్సల్టెంట్లు, సాఫ్ట్వేర్ ప్రోగ్రామర్లు, డిజైనర్లు, ఆర్కిటెక్ట్లు, పెట్టుబడి సలహాదారులు వంటి వైట్ కాలర్ ప్రొఫెషనల్స్ విభాగంలో నిరంతరాయంగా గిగ్ ఎకానమీ విస్తరించి ఉంది. వారు డెలివరీ భాగస్వాములు, సంరక్షణ ఇచ్చేవారిని కలిగి ఉన్న బ్లూ కాలర్, పింక్ కాలర్ కార్మికులకు నిర్దిష్ట వృత్తి/సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉంటారు.

తూఫానీ బిర్యానీ హంట్పై రణ్వీర్ బ్రార్ థమ్స్ అప్ భాగస్వామ్యం

ముంబయి: భారతదేశ బిలియన్ డాలర్, ది కోకా-కోలా కంపెనీ నుండి స్వదేశీ పానీయాల బ్రాండ్ థమ్స్ అప్ తాజాగా తూఫానీ బిర్యానీ హంట్ సీజన్ 2ని ప్రకటించింది. ఈ కొత్త సీజన్, గొప్ప ఆదరణ పొందిన సీజన్ 1కు కొనసాగింపు, రుచికరమైన బిర్యానీ జత కోసం మళ్ళీ పుంజుకోవడాన్ని లక్ష్యం గా పెట్టుకుంది. సెలబ్రిటీ చెఫ్ రణవీర్ బ్రార్ తిరిగి బాధ్యతలు చేపట్టడం తో, రాబోయే ఎడిషన్ అద్భుతమైన పాక ప్రయాణాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. డిస్నీ+ హాట్ స్టార్ క్రియేటివ్ వర్క్స్ ద్వారా సంభావితమై రూపొందిం చబడిన, థమ్స్ అప్ తూఫానీ బిర్యానీ హంట్ సీజన్ 2లో చేరండి, ప్రతి బిర్యానీ తూఫానీ మూలాన్ని అర్థం చేసుకోవడానికి చెఫ్ రణవీర్ బ్రార్ హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం, లక్నో, ఢిల్లీ, ముంబై, కోల్కతా వంటి ఏడు విభిన్న ప్రాంతాలను అన్వేషించారు. ఒక్కో రకమైన కథనం ద్వారా, హంట్ దేశంలోని 21మంది హాటెస్ట్ బిర్యానీ తయారీదారుల గురించి దాగివున్న కథలను సజీవంగా తీసుకువస్తుంది, ప్రతి హాట్స్పాట్ వెనుక ఉన్న ప్రేరణను చెఫ్ వెలికితీస్తారు.

మట్టి గణేశ విగ్రహాలను ప్రోత్సహిస్తున్న ట్రూఫ్లో బై హింద్వేర్

హైదరాబాద్: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్లాస్టిక్ పైపులు, ఫిట్టింగ్ కంపెనీ ట్రూఫ్లో బై హింద్వేర్ ఈ సంవత్సరం పచ్చదనంతో కూడిన గణేష్ చతుర్థి వేడుకలను ప్రోత్సహిస్తోంది. విత్తనాలు పొదిగిన, మట్టితో తయారు చేసిన పర్యావరణ అనుకూల గణేశ విగ్రహాలను కంపెనీ పంపిణీ చేస్తోంది. నీటి కుండలో నిమజ్జనం చేసిన తర్వాత, ఈ ఈ విగ్రహాలు ఒక కొత్త మొక్కగా మొలకెత్తగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి, ఇది ఆశ మరియు ప్రకృతితో పునరుద్ధరించబడిన అనుబంధాన్ని సూచిస్తుంది. ట్రూఫ్లో బై హింద్వేర్ సీఈఓ రాజేష్ పజ్నూ మాట్లాడుతూ, మా డీలర్ నెట్వర్క్, వారి కస్టమర్లు గణేష్ చతుర్థిని జరుపుకోవడానికి మరింత పర్యావరణ అనుకూల మార్గాన్ని స్వీకరించేలా ప్రోత్సహించాలని ఆశిస్తున్నాము" అని అన్నారు. ట్రూఫ్లో హింద్వేర్ ప్రతిష్ఠాత్మక ట్రిపుల్ అక్రిడిటేషన్ : గ్రీన్ ఎకోలేబెల్, గ్రీన్ ఫ్యాక్టరీ ప్లాటినం, గ్రీన్ కో ప్లాటినంను సాధించడం ద్వారా సస్టైనబిలిటీ లీడర్గా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

టీడీఎం మోడ్లో డాల్బీ అట్మోస్ లీనమయ్యే గేమింగ్ అనుభవం

హైదరాబాద్: లీనమయ్యే వినోద అనుభవాల్లో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్, డాల్బీ అట్మోస్ ఆడియో ఇప్పుడు భారతదేశంలోని యువత అత్యంత ఇష్టపడే బ్యాటిల్ రాయల్ గేమ్ బ్యాటిల్ గ్రౌండ్స్ మొబైల్ ఇండియా (బీజీఎంఐ)లో అందుబాటులోకి వచ్చిందని దాని రూపకర్తలు క్రాఫ్టాన్ ప్రకటించింది. బీజీఎంఐ అరేనా లేదా టీమ్ డెత్ మ్యాచ్ మోడ్లో, గేమింగ్ అనుభవంలో వాస్తవంలో వినిపించే శబ్దాన్ని అగ్రస్థానంలో ఉంచుతుంది. ఈసందర్భంగా క్రాఫ్టాన్ ఇండియా బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ సిద్ధార్థ్ మెర్రోత్రా మాట్లాడుతూ... మొబైల్ గేమింగ్లో సౌండ్ అనేది ఒక పరివర్తన మూలకమన్నారు. బీజీఎంఐకి అద్భుతమైన డాల్బీ అట్మోస్ ఇమ్మర్సివ్ ఆడియో అనుభూతిని అందిం చడం పట్ల తాము చాలా థ్రిల్ అయ్యామన్నారు. డాల్బీ అట్మోస్ గేమింగ్ అనుభవాన్ని గణనీయంగా పెంచుతుందన్నారు. ఆటగాళ్లకు మరింత మమేకమైన ఎంగేజ్మెం ట్ను అందిస్తుందన్నారు.

మట్టి, రాళ్లతో నింపి.. నిర్మాణాలు చేపట్టి..

కరీం'నగరం'లో చెరువులు, కుంటలు మింగేసిన భూబకాసురులు

కొన్ని కరుమరుగై.. మరికొన్ని అవశేషాలుగా మిగిలి..

- బిల్డర్ల నిర్మాణాలు, పేరు మోసిన నేతల ఫంక్షన్‌హాళ్లు, విద్యాసంస్థల భవనాలు
- రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ ఆఫీసర్ల చేతివాటం


జిల్లా కేంద్రంలోని మెల్లకుంట చుట్టూ వెలిసిన భారీ భవనాలు, మిగిలిన భూమిలోనూ రోడ్డు వేసేందుకు మట్టిపోసిన అక్రమదారులు


ఈ చిత్రంలో కనిపిస్తున్నది కరీంనగర్ శివారులోని రేకూర్తి, సీతారాంపూర్ మధ్యన ఆరెపల్లి సమీపంలోని మెల్లకుంట. సర్వేనెంబర్ 71లోని ఈ కుంట విస్తీర్ణం సగానికిపైగా తగ్గింది. ఓ మాజీ ప్రజాప్రతినిధి కన్వెన్షన్ పేరుతో పెద్ద ఫంక్షన్‌హాల్‌ను ఈ కుంట భూముల్లోకి చొచ్చుకుని భారీ గోడ నిర్మించాడు. తూమును ఆనుకునే నీళ్లు బయటకు వెళ్లే వీలులేకుండా నిర్మాణం చేపట్టాడు.


సీతారాంపూర్ పరిధి సర్వేనెంబర్ 26లోని పాల సముద్రం కుంటలోనే ఈ గుడిని నిర్మించారు. అందులోనూ ఈ ప్రాంతం మెయిన్ రోడ్డుకు దగ్గరలో ఉండటం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలవడంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ గుడి చుట్టూ విల్లాలు, పెద్దపెద్ద భవనాలే వెలిశాయి. స్థానిక ప్రజాప్రతినిధి సారథ్యంలోనే కుంటను ఆక్రమించి రాళ్లు, మట్టితో నింపి మరీ గుడి నిర్మించారన్న విమర్శలు ఉన్నాయి.

మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్.. ఆపై స్మార్ట్‌సిటీగా అనతి కాలంలోనే ఎదిగిన కరీం'నగరం'లో భూబకాసురుల కబ్జాపర్వం అంతా ఇంతా కాదు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ ఆఫీసర్ల చేతి వాటానికితోడు ప్రభుత్వాలు మారినా.. పాలకులు ఎవరొచ్చినా.. వీరి భూదాహంలో సాగిన చెరువులు, కుంటల ఆక్రమణ పర్వంలో కొన్ని మాయం కాగా.. మరికొన్ని అవశేషాలుగా మిగిలాయి. తొలుత చెరువు భూముల్లో రాళ్లు రప్పలు, మట్టితో నింపుకుంటూ తప్పుడు సర్వేనెంబర్లతో పట్టాలు సృష్టిస్తూ బిల్డర్లు బిల్డింగ్‌లు కట్టి అమ్ముకుంటే.. పేరుమోసిన లీడర్లు, పలుకుబడి ఉన్న ప్రముఖులు ఫంక్షన్‌హాళ్లు, విద్యాసంస్థల భవనాలు నిర్మించిన కరీంనగర్ చెరువుల కబ్జాకహానీపై స్పెషల్ స్టోరీ.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రస్తుతం హైదరాబాద్‌లో హైడ్రా చేపడుతున్న చెరువుల ప్రక్షాళన నేపథ్యంలో ప్రభుత్వం చెబుతున్నట్టుగా.. ప్రతి చెరువూ పూర్తిస్థాయి నిల్వ నీరు విస్తరించే ప్రాంతాలను ఎఫ్‌టీఎల్‌గా, 25ఎకరాలు, అంతకుమించి విస్తీర్ణంలో ఉన్న చెరువులు, కుంటల ప్రాంతాన్ని బఫర్‌గా జోన్‌లుగా పరిగణిస్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల పరిధిలో సొంత భూమి ఉన్నా.. సాగు తప్ప వీటికి 30మీటర్ల దూరం వరకు ఎలాంటి నిర్మాణాలూ ఉండకూడదని చెబుతోంది. ప్రస్తుతం కరీం'నగరం'లో, శివారు ప్రాంతాల్లో ఏ చెరువును చూసినా, ఏ కుంటను చూసినా.. సగానికిపైగా కబ్జాకుగురై బహుళ అంతస్తులు, ఫంక్షన్‌హాళ్లు, ఫ్యాక్టరీలే దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా నగర శివారులోని బొమ్మకల్, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, సీతారాంపూర్, రేకూర్తి, చింతకుంట, అల్గునూర్, గోపాల్‌పూర్ ప్రాంతాల చెరువుల్లో నూటికి 70శాతం మాయమయ్యాయి. మిగిలిన 30శాతం అక్కడక్కడా అవశేషాలుగా ఉన్నాయి.

'తిలాపాపం తలా పిడికెడు' అన్న చందంగా..

ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలు గుర్తించి కూల్చేయాల్సిన రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీసు, ఇరిగేషన్ శాఖల అధికారులు సభ్యులుగా ఉండే డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ కమిటీ రాజకీయ ఒత్తిళ్లతో నామ్‌కేవాస్తేగా మారింది. గతంలో ఉన్నవారు ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చారు. వారిలో ఇప్పుడు ఎంతమంది ఉన్నారో తెలియదు. ఏసీబీ దాడిలో ఎంతోమంది పట్టుబడుతున్నా ఈ అక్రమణలకు అడ్డుకట్టలేదని పలువురు అంటున్నారు. ఫలితంగా బొమ్మకల్ పరిధిలో 46.21 ఎకరాల్లో ఉన్న జక్కప్ప చెరువు, 28.10 ఎకరాల్లో ఉన్న గోపాల్ చెరువు, 16.10 ఎకరాల్లో ఉన్న నల్లచెరువు, 12 ఎకరాల్లో ఉన్న గోధుమకుంట, 9.10 ఎకరాల్లో ఉన్న రావికుంటలు సగానికి తక్కువ విస్తీర్ణానికి పరిమితమయ్యాయి. నగరంలో ఉన్న మాలకుంట, ఉడతకుంట, అవుసుల కుంటలు అవశేషాలుగా మిగిలాయి.

కండ్లెదుటే కనిపిస్తున్న ఆక్రమణలు

- బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కనే ఓ మాజీ ప్రజాప్రతినిధికి చెందిన విద్యాసంస్థ ఉంది. చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారనే ఫిర్యాదులు రాగా.. గత సర్కారు హయాంలో సర్వే చేసిన అధికారులు హద్దులు చూపినట్టే చూపి మళ్లీ ఆవైపు కన్నెత్తి చూడలేదు. సరికదా.. ఆ నిర్మాణాలు శిఖం భూమిలో ఉన్నాయా? లేదా? అన్న స్పష్టతా లేదు.

- అల్గునూర్ మామిడికుంటలో అక్రమ నిర్మాణాలు, బొమ్మకల్ గోపాల్ చెరువులో రెండు గోదాములు, ఓ ఫంక్షన్‌హాల్ ఉన్నాయి. తీగలగుట్టపల్లి మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఊరకుంటలో ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టినా కన్నెత్తి చూడని అధికారులు.. ఫిర్యాదులు వచ్చినా పట్టించుకున్న పాపాన పోలేదు.

- కరీంనగర్ నుంచి సిరిసిల్లకు వెళ్లే మార్గంలోని కమాన్‌పూర్ పరిధిలో తూంకుంట, దీన్ని ఆనుకుని మాలకుంట ఆపై మానేరు డ్యామ్ బ్యాక్‌వాటర్ వచ్చే ఏరియాలో శిఖం భూములు ఉండేవి. ఇప్పుడు ఆ భూములు లేవు. ప్రస్తుత అధికారుల వద్ద సమాధానం లేదు.

- ప్రభుత్వ రికార్డుల్లో 592 సర్వేనెంబర్‌లో 240.12 ఎకరాల్లో విస్తరించి ఉన్న కొత్తపల్లి చెరువు దశాబ్దకాలంగా కుచించుకుపోయింది. 2013వరకూ ఎలాంటి నిర్మాణాలూ లేని ఈ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఇప్పుడు భారీ కట్టడాలు దర్శనమిస్తున్నాయి.

రాజకీయ పార్టీలకతీతంగా చర్యలు చేపట్టాలి

మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి

భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ పార్టీల కతీతంగా అక్రమ కట్టడాలను తొలగించాలి. చెరువు, కుంటల శిఖం భూముల్లో ప్లాట్లుగా మలిచి అమ్ముతున్న భూఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. జిల్లా కేంద్రంలో పదికిపైగా చెరువులు అన్యాక్రాంతమయ్యాయి. ఎస్ఆర్ఎస్‌పీ భూములు సైతం రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి నివాస స్థలాలయ్యాయి. లోతైన విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించి, పేదలకు న్యాయం చేయాలి.

ఫార్మాసిటీపై స్పష్టత ఇవ్వండి : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూసేకరణ జరిపిన భూముల్లో ఏమి ఏర్పాటు చేసేదీ చెప్పాలని హైకోర్టు కోరింది. ఫార్మాసిటీ రద్దయినట్టుగా సీఎం, మంత్రులు చెబుతుంటే సేకరణ చేసిన భూములపై ఏం చేయబోయేదీ వివరణ ఇవ్వకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. వివరణ ఇవ్వడంలో అధికారుల తీరు సమర్థనీయంగా లేదని చెప్పింది. తదుపరి విచారణ ఈ నెల 20న చేపడతామనీ, అప్పటిలోగా భూమి సేకరణ చేసిన ల్యాండ్స్‌లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసేదీ లేనిదీ చెప్పాలని కోరింది. భూసేకరణపై సింగిల్ జడ్జి తీర్పుకు అనుగుణంగా భూములు తిరిగి తమకు ఇప్పించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ రామచంద్రయ్య ఇతరులు దాఖలు చేసిన కేసులో రెవెన్యూ కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది.

పీసీబీ ఉందా? లేదా? : హైకోర్టు

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అధికారులు పనిచేస్తున్నారో? లేదో? అర్థం కావడం లేదని హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని వ్యవసాయ సాగు భూముల్లో ఏర్పాటు చేసిన స్పాంజ్ ఐరన్ ఇండస్ట్రీస్ వల్ల కాలుష్యం వెలువడి పంటలకు, ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ సుమారు 20 ఏండ్ల క్రితం నాటి పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ శుక్రవారం విచారించింది. ఈ కేసులో కౌంటర్ వేసేందుకు సమయం కావాలని పీసీబీ న్యాయవాది కోరడంపై హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. పీసీబీ పనిచేయడం లేదని, క్లోజ్ చేసేలా ప్రభుత్వానికి ఆర్డర్స్ ఇవ్వాల్సివస్తుందని హెచ్చరించింది. విచారణను ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.

పాల్ పిల్‌పై విచారణకు హైకోర్టు నిరాకరణ

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనీ, వారికి జీతాలు, ఇతర సౌకర్యాలు రద్దు చేయాలనీ, ఈ మేరకు ఈసీకి ఉత్తర్వులు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఏ.పాల్ దాఖలు చేసిన పిల్‌ను విచారణ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్లను సింగిల్ జడ్జి విచారణలో ఉందనీ, అదే అంశంపై పిల్‌ను విచారణ చేయపట్టలేమని చీఫ్ జస్టిస్ బెంచ్ ప్రకటించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేసిన తరువాత ఈ పిటిషన్‌పై ప్రస్తావన తీసుకురావచ్చని తెలిపింది.

పౌరసరఫరాల సంస్థ ఈటెండర్లలపై నోటీసులు

సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో ధాన్యం సేకరణ పేరుతో భారీ నష్టం జరిగేలా అధికారుల చర్యలు తీసుకున్నారనే పిల్‌లో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులిచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఈ టెండర్లను పొందిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్, మంచుకొండ ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్, ఎల్‌జీ ఆగ్రి ఇండస్ట్రీస్‌లకు నోటీసులు జారీ చేసింది. ధాన్యం సేకరణ, కొనుగోలు వ్యవహారంలో జరిగిన అవకతవకల వల్ల రూ.1,100 కోట్లు నష్టం వచ్చిందని పిటిషనర్ వాదన. విచారణ వాయిదా పడింది.

ఓజోన్ కు అనుకూలంగా ఢిల్లీ కోర్టు తీర్పు

న్యూఢిల్లీ: భారతదేశపు ప్రముఖ ఆర్కిటెక్చరల్ హార్డ్వేర్ ఫిట్టింగ్లు, సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రదాత, ఓజోన్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ దక్షిణ భారతదేశంలో, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, హైదరాబాద్, విశాఖపట్నంలలో తమ ట్రేడ్మార్క్, ఇతర మేధో సంపత్తి హక్కులతో పాటుగా తమ బ్రాండ్ అనధికారిక వినియోగంను అడ్డుకోవటానికి చట్టపరమైన చర్యలను చేపట్టింది. ఇటీవల, కంపెనీ తమ ట్రేడ్మార్క్ "ఓజోన్" మరియు "ఓజెన్"ని అనధికారికంగా పలు సంస్థలు వినియోగిస్తున్నాయని అనేక సందర్భాలను నివేదించింది. ఈ సంస్థలు అనధికారంగా బ్రాండ్ ట్రేడ్ మార్క్ ను వినియోగించటం వల్ల వినియోగదారుల మధ్య గందరగోళానికి దారితీసింది. బ్రాండ్ ప్రతిష్టకు సైతం భంగం కలిగింది. ఈ నేపథ్యంలో కాపీరైట్ ఉల్లంఘన సంఘటనలను ఢిల్లీ హైకోర్టుకు నివేదించటంతో పాటుగా చట్టపరమైన చర్యలను తీసుకోవాల్సిందిగా అభ్యర్థించింది. దీంతో ఆగస్టు 9, 2024న, ఢిల్లీ హైకోర్టు ఓజోన్కు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

అమెజాన్. ఇన్ పండుగ ఆఫర్లు

బెంగళూరు: అమెజాన్ హెరీం షాపింగ్ స్ట్రీతో పండగ కళ వచ్చింది. దీనిలో భాగంగా 4 నుండి 8 సెప్టెంబర్ వరకు విస్తృత శ్రేణి ఉత్పత్తులపై అనగా డాష్, బోరోసిల్, ఫిలిప్స్, క్యూబో, స్కాచ్-బ్రైట్, స్ట్రాస్, ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుండి హెరీమ్, కిచెన్, అవుట్ డోర్స్ వంటి వాటిపై ఉత్తేజభరితమైన డీల్స్ ఉంటాయి. అదనంగా, కస్టమర్స్ కనీసం 40% తగ్గింపును, రూ.1500 కనీస కొనుగోలుపై అదనంగా రూ.300 క్యాష్ బాక్ను పొందవచ్చు. సెల్లర్స్ నుండి గొప్ప డీల్స్ అమెజాన్. ఇన్లొ కొన్ని ప్రసిద్ధి చెందిన హెరీమ్, కిచెన్, అవుట్ డోర్ ఉత్పత్తులు ఉన్నాయి. వాటిలో వి-గార్డ్ వికెఎస్ 15 ఎలక్ట్రిక్ కెటిల్, వి-గార్డ్ జియో ఇన్ స్టెంట్ గీజర్ 5 లీటర్, డాష్ బ్రెడ్ టోస్టర్, కొరాక్టిన్ గార్డెన్ పేషియో సీటింగ్ చెయిర్, టేబుల్ సెట్, బోరోసిల్ చెఫ్ డిలైట్ 300 వాట్స్ ఎలక్ట్రిక్ చాపర్ వంటివి ఉన్నాయి.

గ్లోబెక్స్ అవార్డులు



హైదరాబాద్: జీకేపీఆర్ మీడియా హౌస్ సమర్పిస్తున్న గ్లోబల్ అవార్డు ఇన్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ ఆఫ్రో-ఆసియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ భారత దేశ విభాగ స్థాపన. గ్లోబెక్స్ అవార్డ్ అనేది కేవలం గుర్తింపునకు సంకేతం కాదు. ఇది విలువైన లక్షణాలను ప్రతిబింబిస్తుంది. ఎంఏయూఆర్ఐటీ ఐయూఎస్ బిజినెస్ మ్యాన్ డా. రామేశ్వర రామధూన్, భారతదేశం నుండి డా.పి.వి. మజీద్, డా.వెంకట కె. గంజామ్ కలసి ఈ ఛాంబర్ ను ప్రారంభించారు. హైదరాబాద్లో జరిగిన గ్లోబెక్స్ అవార్డుల కార్యక్రమంలో ఏఎఫ్ఏసీసీఐ ఆఫ్రో-ఏషియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఏఎఫ్ఏసీసీఐ) ప్రెసిడెంట్ డా.పి.వి. మజీద్, ఏర్పాటును ప్రకటించారు. ఈసందర్భంగా ఆఫ్రో-ఏషియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సెక్రటరీ జెనరల్ వెంకట కె.గంజాం మాట్లాడుతూ... ఏఎఫ్ఏసీసీఐ వ్యాపార వేదిక మాత్రమే కాదు. ఇది ఆఫ్రికా, ఆసియా మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి రూపొందించిన ఒక సంస్థ అన్నారు. ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహిం చడం, స్థిరమైన వృద్ధిని సాధించడం, తమ ఛాంబర్ సభ్యులకు మాత్రమే కాకుండా తాము సేవ చేసే విస్తృత కమ్యూనిటీలకు కూడా ప్రయోజనం చేకూర్చే బలమైన వ్యాపార వాతావరణాన్ని సృష్టించడం ఏఎఫ్ఏసీసీఐ ప్రధాన ఉద్దేశమన్నారు.

పీఎం కేర్స్ నిధికి మారుతీ రూ.3 కోట్ల విరాళం

ఢిల్లీ: వివిధ రాష్ట్రాల్లో వరద సహాయ చర్యల నిమిత్తం పీఎం కేర్స్ నిధికి రూ. 3 కోట్ల విరాళం ఇస్తున్నట్లు మారుతీ సుజుకీ తెలిపింది. 'ప్రకృతి వైప రీత్యాల కారణంగా నష్టపోయిన కుటుంబాలు, వ్యక్తులకు మేం అండగా నిల వాలని నిర్ణయించాం. ఇలాంటి కష్ట సమయంలో అందరూ ఒక్కటై, పున ర్నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని మారుతీ సుజుకీ ఇండియా ఎండీ, సీఈఓ హిసాషి కూచీ తెలిపారు.

భారతదేశంలో మొదటి యుకె విశ్వవిద్యాలయం

హైదరాబాద్: ప్రపంచంలోని టాప్ 100 విశ్వవిద్యాలయంలో ఒకటిగా గుర్తింపు పొందిన యుకె లోని సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం, భారతదేశంలో తమ సమగ్ర క్యాంపస్‌నుఏర్పాటు చేయటానికి భారత ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన మొదటి యుకె విశ్వవిద్యాలయంగా అవతరించింది. యూనివర్శిటీగ్రాంట్స్ కమీషన్ (యుజిసి) ఈ అనుమతులు మంజూరు చేయడం ఒక ముఖ్యమైన ముందడుగునుసూచిస్తుంది, సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం భారతదేశంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన విద్య పరిశోధన, జ్ఞాన మార్పిడి మరియువ్యాపారాన్ని అందించే ప్రణాళికలతో పురోగమిస్తుంది.

ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్ 2024ని ప్రచురించిన అమెజాన్

హైదరాబాద్: అమెజాన్ ఈరోజు ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్ 2024ను ఆవిష్కరించింది మరియు 2024 చివరి నాటికి భారతదేశం నుండి సమ్మిళిత ఈ-కామర్స్ ఎగుమతులలో వేలాది భారతీయ వ్యాపారాలు $13 బిలియన్లను అధిగమించే ప్రయాణంలో ఉన్నట్లు ప్రకటించింది. అమెజాన్ యొక్క ప్రధాన ఇ-కామర్స్ ఎగుమతుల కార్యక్రమం, అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ 2015లో ప్రారంభించబడింది.

ఎప్పటికి తేరుకునేనో..

- తండా వాసుల కన్నీటి సుడులు
- కట్టుబట్టలే మిగిలాయంటూ ఆవేదన
- ఎటు చూసినా బురద.. తెగిన వైర్లు
- ఇసుక దిబ్బలుగా మారిన పొలాలు
- తండాల తరలింపుపై భిన్నాభిప్రాయాలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో 'నవతెలంగాణ' బృందం విజిట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



అర్ధరాత్రి ఆకేరు వాగు సృష్టించిన భయానక వరదతో తండావాసులు చెల్లాచెదురయ్యారు. గొర్లను కాపాడే ప్రయత్నంలో కొట్టం గేటు రేకు తీయగానే 60 గొర్లు వరదలో కొట్టుకుపోయాయని ఉల్లెపల్లికి చెందిన చింతల లింగయ్య ఆవేదన చెందాడు. ట్రాక్టర్లు, మోటార్లు సైతం వరదలో కొట్టుకుపోయి సీతారాంనాయక్ తండాలో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. పురుషోత్తమాయగూడెం నుంచి ఉల్లెపల్లి వరకు ఎక్కడ చూసినా పొలాల్లో ఇసుకమేటలు.. చెట్లపై సుమారు 15 అడుగుల ఎత్తున వరద పోయిన ఆనవాళ్లు కనిపించాయి. తండావాసులు వారు పడిన బాధలను చెబుతుండే.. వారి కండ్లలో కన్నీరు ఉబికి వచ్చింది. తండాలోకి ఏ వాహనం వచ్చినా ఆ శబ్దాలకు సాయం కోసం పరుగుపెట్టడం కనిపించింది. తండాకు వచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల వద్ద, అధికారులు, మీడియా, సిబ్బంది వద్ద చేతులు జోడించి 'మమ్మల్ని ఆదుకోండి' అంటూ కన్నీళ్లపర్యంతమవుతుండటం కలచివేసింది. కట్టుకోవడానికి బట్టలు లేవు.. తినడానికి తిండి లేదు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న సరుకులతోనే పొట్టనింపుకుంటున్న దైన్యస్థితి వారిది. ఉల్లెపల్లిలో చింతల లింగయ్య ఇంట్లో 8 క్వింటాళ్ల బియ్యం కొట్టుకుపోయాయి. ట్రాక్టర్ కొట్టుకుపోతుంటే వరదలోనే లింగయ్య కొడుకు యాకన్న తాడుతో చెట్టుకు కట్టేసి కాపాడుకున్నాడు. 'పురుషోత్తమాయగూడెం వద్ద బ్రిడ్జి తెగకపోతే మా తండాలన్నీ పూర్తిగా మునిగిపోయి అందరం చచ్చిపోయేటోళ్లం' అని తేజావత్ తండాకు చెందిన తేజావత్ గంగారాం అన్నారు. ఈ వరదతో 5-6 ఏండ్ల దాకా కోలుకోలేమని చెబుతున్నప్పుడు గంగారం కళ్లల్లో కన్నీరు ఉబికి వచ్చింది. '10 ఎకరాల పొలంలో వరద ఒర్రె కోసింది.. రాళు రప్పలతో పొలాలు పనికిరాకుండా పోయాయి' అని పురుషోత్తమాయగూడెంకు చెందిన వంగూరి విజయ్ అన్నారు. చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో వరద వెనక్కి తన్నిందని, దీంతో తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు.


సీతారాంనాయక్‌తండా

వరదలు సృష్టించిన విలయం.. ఆ భయానక పరిస్థితి నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకునేలా లేదు.. ఎవరిని కదిలించినా కన్నీరే.. గ్రామాలు, తండాలు ఎటు చూసినా బురద.. విరిగిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిన వైర్లు అలాగే ఉన్నాయి.. వరదల్లో కొట్టుకుపోయిన పశువుల కళేబరాలు మామిడి తోటల్లో చెట్ల మధ్య ఉండిపోయి వాసన వస్తున్నాయి. ఇండ్లన్నీ బురదతో నిండిపోయాయి.. ఎవరిని కదిలించినా.. 'మళ్లీ మేం ఎప్పుడు కోలుకుంటామో' అనే ఉద్వేగమే.. వరదలు తగ్గడంతో ఇండ్లలో తడిచిన ధాన్యం, పెసళ్లు, మొలకెత్తిన పచ్చజొన్నలను ఇండ్ల ముందు ఆరపెట్టారు. ఇదీ ఆకేరు వాగు బాధిత ఉల్లెపెల్లి, సీతారాంనాయక్ తండాల దుస్థితి. ఈ క్రమంలో శుక్రవారం 'నవతెలంగాణ' బృందం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లెపల్లి, తేజావత్‌తండా, పురుషోత్తమాయగూడెం, సీతారాంనాయక్ తండాలను సందర్శించింది. వరదలతో మాకు ఏమీ మిగలలేదని వారు వాపోయారు.

వరదలో కోళ్ల గల్లంతు..

సీతారాంనాయక్‌తండాలో కోళ్ల గల్లంతవడంతో తండాలో ఎక్కడా ఒక్క కోడి కనిపించకపోవడం గమనార్హం. వరదలో నా రెండు ఎడ్లు కొట్టుకుపోయినయంటూ గుగులోత్ ద్వాలి గద్గద స్వరంతో చేతులు జోడించి చెప్పింది. తండాలో ఒక్కో ఇంటికి రెండెకరాల నుంచి నాలుగెకరాల భూములుండగా.. ఇసుకమేటలతో అందరూ తీవ్రంగా నష్టపోయారు. 'అర్ధరాత్రి ప్రాణాలు కాపాడుకోవడానికి నా పెళ్లం ద్వాళిని ఎత్తుకొని ఇంటిపైకి ఎక్కినా.. తెల్లారి సీరోల్ ఎస్ఐ, పోలీసులు వచ్చి తాళ్లు కట్టి నన్ను బయటకు తెచ్చారు. నా భార్యను ఎత్తుకొని కిందకు తీసుకొచ్చారని' గుగులోతు భిక్యా ఆకాశం వైపు చూసి దండం పెడుతూ చెప్పాడు. ఇంట్లో దాచిపెట్టుకున్న నగదు కూడా కొట్టుకుపోయిందన్నారు. మా తండాకు నాలుగుసార్లు వరదలొచ్చినయ్.. ఇప్పుడొచ్చిన వరద ఎప్పుడూ చూడలేదని 60 ఏండ్ల భిక్యా చెప్పడం గమనార్హం. మరిపెడ -మహబూబాబాద్ నడుమ పురుషోత్తమాయగూడెం వద్దనున్న బ్రిడ్జి రెండువైపులా 250 మీటర్ల నుంచి 300 మీటర్ల మేర తెగిపోయి పక్కనున్న పొలాలన్నీ ముంపుకు గురయ్యాయి.

ఈ నష్టం కోట్లలో వుండే అవకాశముంది. మరిపెడ మండలంలోని ఆకేరు వాగు సమీపంలో వున్న సీతారాంనాయక్‌తండా, తేజావత్‌తండా, జమ్మికుంటతండాలతోపాటు సీరోల్ మండలంలోని మోదుగలగడ్డ తండాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వం భావించినా, దానిపై తండావాసుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం.